# వార్త కథనాల్లో అదే వాడి

- క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అనుదీప్, ఎస్పీ




8లో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

ఆదివారం 08, జనవరి 2023 16 పేజీలు



## అయోమయంలో.. సర్పంచ్‌లు

నిధులు లేమితో సతమతం


వచ్చిన నిధులను నెలసరి వాయిదాల చెల్లింపునకు జమ

గ్రామాల్లో సమస్యలు పరిష్కరించలేని పరిస్థితి

నిధులు లేకపోవడంతో పారిశుద్యం, పరిశుభ్రతకు విఘాతం

ఖమ్మం, ప్రభాతవార్త

2014లో తెలంగాణ ఆవిర్భవించిన తరువాత టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి బంగారు తెలంగాణ సాధించే దిశగా అడుగులు వేసి జిల్లాలను, మండలాలను విభజించి తండాలను కూడా గ్రామ పంచాయతీలుగా మార్చింది. బంగారు తెలంగాణలో భాగంగా అనేక పథకాలను ప్రవేశపెట్టిన ప్రభుత్వం అవి అమలు చేయడానికి కావాల్సిన నిధులను మంజూరు చేసినప్పటికీ విడుదల చేయడంలో జాప్యం చేస్తూ గ్రామ





2 లో..



2లో...

## బీఆర్ఎస్‌తో దేశవ్యాప్తంగా తెలంగాణ సంక్షేమ పథకాలు

మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

ఎర్రుపాలెం మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం

ఎర్రుపాలెం, జనవరి 7, ప్రభాతవార్త ః తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు బీఆర్ఎస్ పార్టీ ద్వారా దేశవ్యాప్తంగా అమలు కానున్నాయని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ శనివారం పేర్కొన్నారు. మధిర నియోజకవర్గంలోని ఎర్రుపాలెం మండలంలో రూ. 3.44కోట్లతో పూర్తి అయిన అభివృద్ధి పనులను ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు, మధిర శాసన సభ్యులు మల్లు భట్టి విక్రమార్క, ఎమ్మెల్సీ తాతా మధులతో కలిసి ఆయన



9లో..

## 'రాజీ'నే రాజ మార్గం

ఫిబ్రవరి IIన జాతీయ లోక్ అదాలత్

జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్‌రావు వెల్లడి



8లో...

సింగరేణి విద్యాలయాలు ఉన్నత ప్రమాణాలకు

-జీఎం(ఎడ్యుకేషన్) అండ్ సెక్రటరీ ఎస్.వెంకటేశ్వరరావు



## నేడు జిల్లాలో పొంగులేటి పర్యటన

ఖమ్మం : ప్రభాతవార్త

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం జిల్లాలో ఆదివారం పర్యటించనున్నారు. ఈ మేరకు పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాంగా ఖమ్మం నగరం, ఖమ్మం రూరల్ మండలంలోని దానవాయిగూడెం,ఆరెకోడు గ్రామాల్లో, చింతకాని మండలంలోని మత్కేపల్లి, నామవరం గ్రామాల్లో, కొణిజర్ల మండలంలోని పెద్దగోపతి గ్రామాలను సందర్శించనున్నారు. ఆయా గ్రామాలు, పట్టణాల్లో జరిగే పలు శుభ కార్య క్రమాలతో పాటు ప్రైవేట్ కార్యక్రమాల్లో పొంగు లేటి పాల్గొంటారు. కావున పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్‌రెడ్డి కోరారు.

## దేశం ఆశావహుల్లో ముప్పిడి

సత్తుపల్లి స్థానం కోరుతూ బాబుకి దరఖాస్తు

సత్తుపల్లి-ప్రభాతవార్త

సత్తుపల్లి ఎస్సి రిజర్వ్ స్థానం నుంచి టిడిపి తరపున ఆశావహుల క్యూ మొదలయింది. సహజంగా ఇక్కడ సైకిల్ గుర్తుకి సాంప్రదాయ ఓటు బ్యాంకు ఉన్న విషయం కాదనలేనిది. తెలంగాణా ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డ తరువాత ఈరోజు దాకా ఈ సిగ్మెంట్‌లో ఇంకో రాజకీయ పార్టీ బోణీ కొట్టలేదు. దీంతో ఎంత కాదన్నా ఈ సీటుకి మంచి గిరాకీ ఉంటుంది. ఆ క్రమంలో ప్రస్తుత ఈ వ్యాసానికి ప్రాధాన్యత ఉన్నది. 2014-2018 ఈ రెండు ఎన్నికల్లోనూ పచ్చపార్టీని ఆదరించారు. ఆమాటకొస్తే 2009లో ఇది ఎస్సిలకు రిజర్వ్ అయిన నాటినుంచీ గమనిస్తే..,ఆ తరువాత జరిగిన మొత్తం రెండు ఎన్నికల్లోనూ (2009 తో కలిపి మూడుసార్లు) తెలుగుదేశం తప్ప, మరో పార్టీకి అవకాశం



2 లో..

# బీఆర్ఎస్‌తో దేశవ్యాప్తంగా తెలంగాణ సంక్షేమ పథకాలు

(మొదటి పేజీ తరువాయి..)

ప్రారంబించి కొత్త గా రూ. 4.56కోట్లతో చేపడుతున్న పలు పనులకు భూమి పూజలు నిర్వహించారు. తొలుత ఎర్రుపాలెం మండల కేంద్రంలో రూ. 1.54కోట్లతో నిర్మించిన కస్తూర్బా బాలికల పాఠశాల భవనాన్ని ఆయన ప్రారంభిచారు. అనంతరం భీమవరం గ్రామంలో నూతనంగా రూ. 1.50కోట్లతో నిర్మించిన 33/11కెవి సబ్ స్టేషన్‌ను ప్రారంభించారు. అనంతరం బనగాండ్లపాడు గ్రామంలో మన ఊరు 6 మన బడి కింద నూతనంగా నిర్మించి అదనపు తరగతి గదులను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆదే గ్రామంలో రూ. 1.56కోట్లతో నూతనంగా నిర్మించనున్న పీహెచ్‌సీ భవనానికి భూమి పూజ చేశారు. ఆ తర్వాత రూ. 2.80కోట్లతో వనిగండ్లపాడు నుండి తక్కెళ్ళపాడు వరకు నిర్మించిన బీటీ రోడ్డు పనులకు భూమి పూజ చేశారు.ఈ క్రమంలో మాజీ మంత్రి స్వర్గీయ శీలం సిద్దారెడ్డి విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సదర్బంగా బనిగండ్లపాడు లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.... తెలంగాన ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమ పాలనను అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ దేశవ్యాప్తంగా వీటిని అమలు పరిచే దిశగా బీఆర్ఎస్ పార్టీని దేశవ్యాప్తంగా విస్తరించి ఉన్నారని పేర్కొన్నారు. మధిర నియోజకవర్గంలో వందల కోట్లతో అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను చేపట్టి పూర్తి చేయడం జరుగుతుంనది అన్నారు. రానున్న ఎన్నికల్లో మధిర నియోజకవర్గంలో గులాబి జెండా ఎగరాలని ప్రజలంతా కేసీఆర్‌కు అండగా నిలవాలని అన్నారు. ఎంపీ నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ.... తెలంగాణలో అమలువుతున్న సంక్షేమ పథకాలను చూసి దేశంలోని ఇతర రాష్ట్రాలు స్పూర్తిగా తీసుకుంటున్నాయన్నారు. కేసీఆర్ లాంటి నాయకుని నేతృత్వంలో జాతీయస్దాయిలో కలిసి పనిచేసేందుకు ముఖ్య నాయకులు మద్దతుగా నిలవడంతో పాటు బీఆర్ఎస్ పార్టీలో చేరేందుకు సిద్దమౌతున్నారన్నారు. ఎమ్మెల్సీ జిల్లా టీఆర్ఎస్ అధ్యక్షులు తాతా మధు మాట్లాడుతూ.... టీఆర్ఎస్ పార్టీలో కేసీఆర్ ఒక్కడే నాయకుడని ఆయన కిందే మనమందరం పనిచేయాలని అన్నారు. బహిరంగ సభలు సమావేశాలు వాటి కార్యక్రమాల్లో ఒకే నాయకుడికి జై కొట్టే పద్దతులు సరైనవి కావన్నారు. పార్టీ క్రమశిక్షనకు లోబడి నాయకులు, ప్రజా ప్రతినిధులు పనిచేయాలని ఆయన పొంగులేటినీ ఉద్దేశిస్తూ పరోక్ష వ్యాఖ్యలను చేశారు. జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు మాట్లాడుతూ.... ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలుకు నిధులను కేటాయిస్తూ ప్రత్యేక చొరవ చూపెడుతున్న సీఎం కేసీఆర్ మంత్రులు, కేటీఆర్ పువ్వాడ, ఎంపీ నామాలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. మధిర నియోజకవర్గంలో పార్టీ గెలుపే లక్ష్యంగా శ్రేణులు ఐక్యంగా పనిచేయాలని కోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి శాఖ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, రైతుబంధు కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ కవిత, ఎంపీపీ శిరీష, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిని మాలతి, జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్‌శర్మ, ట్రాన్స్ కో ఎస్పీ సురేందర్‌లతో పాటు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పంపి సాంబశివరావు, కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, జంగా పుల్లారెడ్డి, శీలం ఉమామహేశ్వరి, టీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు కొండిపాటి సాంబశివరావు, వైస్ ఎంపీపీరామకోటయ్య, భాస్కర్‌రెడ్డి, మొగిలి అప్పారావు, మూల్పురి శ్రీనివాసరావు, సంక్రాంతి కృష్ణారావు, పురుషోత్తం రాజు, బుర్ర నారాయణ, ఆకుల నాగేశ్వరరావు, దేవరకొండ రవి, శీలం అంకిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, తుపాకుల నాగేశ్వరరావు, పలువురు అదికారులు తెరాస ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# దేశం ఆశావహుల్లో ముప్పిడి

(మొదటి పేజీ తరువాయి..)

రాకపోవడం విశేషం. ప్రత్యేక తెలంగాణా ఏర్పడ్డాకే ఇక్కడ మరోపార్టీకి అవకాశం దక్కలేదని అందుకే ఇందాక చెప్పాము. 2009 ఎన్నికల్లో తెలుగుదేశం అబ్యర్ధిగా తొలిసారి బయటినుంచి వచ్చి పోటీచేసిన స్థానికేతరులు సండ్ర వెంకటవీరయ్య 79వేల491 ఓట్లను సాధించి, దేశం అబ్యర్ధిగా విజయం సాధించారు. తదుపరి 2014లో కొత్త రాష్ట్రంలో ఎన్నికలు జరిగితే, మళ్ళీ అదే తెలుగుదేశం నుంచి వీరయ్యకి సీటిచ్చారు. తన సమీప ప్రత్యర్ధి వైఎస్ఆర్‌సిపి అబ్యర్ధి మట్టా.దయానంద్ మీద కేవలం 2485 ఓట్ల అత్యల్ప మెజారిటీతో రెండోసారి విజయం సాధించారు. ఇక 2018 నాటి ఎలక్షన్‌లోనూ సండ్ర.వెంకటవీరయ్య తిరిగి అదే టిడిపి నుంచి మూడోమారు హ్యాట్రిక్ కొట్టారు. ఈసారి తన సమీప కాంగ్రెస్ అబ్యర్ధిమీద అత్యధికంగా 19వేల2 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. కా ంగ్రెస్ అబ్యర్ధికి ఈ ఎన్నికలో 41.01శాతం, అలానే వీరయ్యకి 50.62 శాతం ఓట్లు పడ్డాయి. అంటే ఈ నియోజకవర్గంలో దేశం పార్టీకి ఎంత బలముందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఐతే అదే ఓటింగ్ సరళి ఇప్పుడుకూడా ఉన్నదా అంటే అందుకు ఎవ్వరం గ్యారంటీ ఇవ్వలేము. ఎందుకంటే..,సండ్ర వెంకటవీరయ్య వ్యక్తిగత ప్రతిష్ఠ కూడా ఆయన గెలుపులో మిళితమై ఉన్నది. వ్యక్తిని బట్టి పార్టీనా ? పార్టీని బట్టి వ్యక్తా ? అనే మీమాంస ఇక్కడ ఉత్పన్నమైతేకనుక, సండ్ర సమర్ధత కూడా పరిగణలోకి తీసుకోవాల్సి వస్తుందనే అభిప్రాయం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నది. ఈ క్రమంలో మూడుసార్లు సైకిల్ గుర్తుమీద శాసనసభ్యునిగా తిరుగులేని రికార్డుని నమోదు చేసుకున్న ఆయన ప్రస్తుతం టిడిపిని వీడి..,అధికార బిఆర్ఎస్‌లో చేరిపోయి, తన అభివృద్ధిని అప్రతిహతంగా సాగిస్తున్నారు. కాబట్టి రాబోయే కాలంలో పాత సాంప్రదాయమే ఖచ్చితంగా కొనసాగుతుందని చెప్పలేము కానీ..,2009-2014-2018 నాటి టిడిపి వరుస విజయాల దరిమిలా..,రాబోవు ఎన్నికల కోసం ఆ పార్టీనుంచీ ఆశావహుల క్యూ పెరుగుతున్నది. మొన్నటి చంద్రబాబు ఖమ్మం సభకు కూడా ఈ సిగ్మెంట్‌నుంచే అధిక ఆదరణ కనిపించడం యాధృఛ్చికమైతే కాదు. అందుకు లోలోపలి కారణాలనేకం. ఈ పరిస్థితుల్లో స్థానిక న్యాయవాది ముప్పిడి.శ్యాంసుధాకర్ సత్తుపల్లి సీటుకోసం చంద్రబాబుకి తొలి దరఖాస్తు చేసుకోవడంతో, ఎన్నికల హడావిడి లాంఛనంగా మొదలయినట్లే. ఈయన 1983 నుంచీ ఇదే పార్టీకి అభిమానిగా పనిచేస్తున్నారు. అడసర్లపాడులో జన్మించిన ముప్పిడి, డిగ్రీ వరకూ సత్తుపల్లిలోనే తన విద్యను సాగించి, ప్రస్తుతం ఇక్కడే ప్రాక్టీస్ చేస్తున్నారు. ఆయన దారిలోనే మరెందరో ఆశావహులు టిడిపి సీటుకోసం పాకులాడుతుండటం విశేషం.

# అయోమయంలో సర్పంచ్‌లు

(మొదటి పేజీ తరువాయి..)

రకాలైన ఇబ్బందులకు గురి చేస్తుందని అభిప్రాయాలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులను సక్రమంగా అందించకపోవడం వలన గ్రామాలలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేకపోతున్నారని చర్చించుకుంటున్నారు. నిధులు కరెంట్ బిల్లులు చెల్లించడానికి నెలసరి వాయిదా చెల్లింపులకు మాత్రమే సరిపోతున్నాయని పారిశుధ్య కార్మికులకు జీతాలు చెల్లించే పరిస్థితి కూడా లేదని గ్రామపంచాయతీల్లో చర్చించుకుంటున్నారు. గ్రామపంచాయతీ ఖాతాలలో నిధులు లేక అభివృద్ధి పనులు చేపట్ట లేని పరిస్థితుల్లో పంచాయతీలు కొనసాగుతున్నాయి. చేపట్టిన పనులకు నిధులు లేక నాలుగు నెలలుగా సర్పంచ్‌లు ఎదురు చూస్తున్నారు. కొత్తగా ఏ పనిచేయాలన్నా నిధులు లేకపోవడంతో ముందడుగు వేయలేకపోతున్నారు. గ్రామాల్లో సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉన్నాయి. 15వ ఫైనాన్స్ నిధులు ఏ పంచాయతీలో చూసినా లేవు. కనీసం పారిశుద్య పనులు చేపట్టేందుకు కూడా నిధులు లేవు. బ్లీచింగ్ పౌడర్ కొనుగోలు, చిన్న మొత్తాలలో చేపట్టే పనులకు కూడా సర్పంచ్‌లు ఆలోచన చేస్తున్నారు. సొంత నిధులతో పనులు చేయలేక, పనులు చేస్తే బిల్లులు ఎప్పుడు వస్తాయోననే ఆలోచనతో వెనకడుగు వేస్తున్నారు. గ్రామపంచాయతీ సర్పంచ్‌గా గెలిచిన తరువాత ఎంతో కొంత నిధులు ఖర్చు చేసి పనులు చేపట్టారు. ఏ మాత్రం అభివృద్ధి పనులు మంజూరు కాకపోవడంతో అభివృద్ధి పనులకు వెనుకడుగు వేస్తున్నారు. పంచాయతీ ఖాతాలలో ఉన్న నిధులను రాష్ట్ర ప్రభుత వ్ం కరెంట్ బిల్లులు చెల్లించేందుకు ఇతర అవసరాలకు వినియోగించుకుంటున్నారు. పంచాయతీల్డో ఆర్థిక కష్టాలు మొదలయ్యాయి. కేంద్రం నిధులు ఇస్తే తప్ప చేసిన పనులకు బిల్లులు చెల్లించే పరిస్థితి కనిపించడం లేదు. 14వ ఆర్థిక సంఘం నిధులు ఉపయోగించి అభివృద్ధి పనులు చేపట్టిన సర్పంచ్‌లకు ఎదురుదెబ్బే తగిలింది. కేంద్రం నుండి వచ్చిన నిధులతో అనేక అభివృద్ధి పనులు చేపట్టవచ్చని సర్పంచ్‌లు భావించారు. మండలంలో 90 శాతానికి పైగా సర్పంచ్‌లు అధికారపక్షం నుండి గెలిచిన వారే కావడంతో ఎవరూ మాట్లాడడం లేదు. నిధులపై మాట్లాడితే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నట్లు భావిస్తారని సర్పంచ్‌లు అందరూ మౌనంగా ఉంటున్నారు. గ్రామాల్లో కరోనా వ్యాధి వృద్ధి చెందాక పారిశుద్య పనులు చేపట్టారు. కాలువల్లో పూడికలు తీయడం వంటి పనులు చేపట్టారు. మంచి నీటి పథకాలకు సంబంధించి మోటార్ల రిపేరు వంటి పనులు చేపట్టి బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల్లో ప్రస్తుతం ఎలాంటి అభివృద్ధి పనులు జరగడం లేదు. సర్పంచ్‌లు అందరూ నిధులు లేక ఖాళీగా ఉన్నారు. గ్రామాల మధ్య రున్న చిన్నపాటి రోడ్లకు గ్రావెల్ వేయని పరిస్థితుల్లో పంచాయతీలు ఉన్నాయి. కేంద్రం నుండి వచ్చే నిధులు పోతాయని ఉద్దేశ్యంతో హడావిడిగా ఎన్నికలు పెట్టారు. అయితే ఎన్నికలు జరిగాక వచ్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వమే వినియోగించుకుందని సర్పంచ్‌లు వాపోతున్నారు. రాష్ట్ర స్థాయిలో సర్పంచ్‌ల ప్రతినిధులు మంత్రులను కలిసినా ఫలితం లేదని బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. చేసిన పనులకు చెల్లింపులు కూడా ప్రశ్నార్ధకమవడంతో సర్పంచ్‌లు అయోమయంలో పడ్డారు. నిధులు రాకపోవడంతో సతమతమవుతున్నారు. ఈ నెలలో 15వ ఆర్థిక సంఘం నిధులు పిఎఫ్ఎంఎస్ విడుదల అయినప్పటికీ అధికారులు వాటిని గ్రామపంచాయతీ ప్రతి నెల తప్పనిసరిగా చెల్లించాల్సి న సీసీ చార్జీలు, ట్రాక్టర్ ఈఎంఐ వంటి ఖర్చులకు నిల్వ చేసి ఉంచారు. ఖాతాలో ఉన్న డబ్బులు రాకపోవడంతో పారిశుద్య పనులు చేయడానికి అవకాశం లేకుండా పోయిందని, ఏ పని చేద్దామన్నా నిధుల కొరతతో సతమతమవుతున్నామని సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## పాఖాలయేటి చెక్‌డ్యాంను పరిశీలించిన అధికారులు

గార్ల, జనవరి7 ప్రభాతవార్త:

తెలంగాణరాష్ట్ర రోడ్డు రవాణాశాఖ జిల్లా అధికారులు ఈఈ తానేశ్వర్, డిఈ రాజేందర్, ఏఈ అనిల్ బృందం శనివారం మండల పరిధి రాంపురం గ్రామసమీపంలోని పాఖాలయేటి చెక్‌డ్యాం పరిసరాలను సందర్శించి పరిశీలించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతు ప్రభుత్వ ఆదేశాల మేరకు చెక్‌డ్యాం పరిసర ప్రాంతాలను, హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి అనువుగా ఉండే ప్రాంతాలను పరిశీలించడం జరిగిందని, సంబందిత నివేధికను ప్రభుత్వానికి అందించడం జరుగుతుందని తెలిపారు. బ్రిడ్జినిర్మాణ సాధనకమిటి కట్టెబోయిన శ్రీనివాస్, జడ సత్యనారాయణ, కందునూరి ఈశ్వరలింగం, గుండా వెంకటరెడ్డి, ఆడెపు వెంకటేశ్వర్లు, మద్దివంచ సర్పంచ్ కుషిని బాబురావు,లు అధికారులకు సమీపం ప్రాంతాల ప్రజల ఇబ్బందులను వివరించారు. ప్రతియేటా వర్షాకాలంలో వరదనీటి ప్రవాహంతో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం లేకపోవడంతో రాకపోకలు బంద్‌కావడం గార్లతో సంబందాలు తెగిపోతాయని, అత్యవస పరిస్థితులు ఏర్పడి యేండ్ల తరబడి నుండి అవస్థలు పడుతున్నారని వివరించారు. సత్వరమే నిర్మాణానికి నిధులు మంజూరు చేసి త్వరితగతిన హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం జరిగేలా కృషి చేయాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో ధనియాకుల రామారావు, పోతుల నర్సి ంహరావు, తదితరులున్నారు.

## భూనిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ అమలు చేస్తాం

భూపాలపల్లిరూరల్, జనవరి 07, ప్రభాతవార్త

జిల్లాలో అర్హత కలిగిన భూనిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ అందేలా పకడ్బందిగా చర్యలు చేపట్టామని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. శనివారం భూపాలపల్లి మున్సి పాలిటి పరిధిలోని గడ్డిగానిపల్లి గ్రామంలో భూసేకరణపై గ్రామసభ నిర్వహించగా స్థానిక ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2015 నుండి పెండింగ్‌లో ఉన్న గడ్డిగానిపల్లి ప్రాంత ప్రజల సమస్య పరిష్కారం అవుతుందన్నారు. గడ్డిగానిపల్లి గ్రామంలో సర్వే నిర్వహించి భూనిర్వాసితులను గుర్తిస్తామని ప్రతి అర్హులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం అందిస్తామని అన్నారు. గ్రామంలో నివసించే నివాస ప్రాంతాల భూములకు, వ్యవసాయ భూమి విలువ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించటం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న ఇండ్లు, చెట్లు, బోర్లు ఇతర నిర్మాణాలకు సైతం నష్టపరిహారం చెల్లిస్తామని వివరించారు. ప్రతి పీడిఎఫ్ కుటుంబానికి 7.5 లక్షల నష్టపరిహారంతో పాటు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద కాలనీ నిర్మించి మౌళిక సదుపాయాలను కల్పించటం జరుగుతుందని అన్నారు. సింగరేణి, జెన్‌కో నిర్వాసితుల సమస్యల విషయంలో కలెక్టర్ చొరవ చూపి వారికి నష్టపరిహారంతో పాటు పునరావాసం కల్పించుటకు కృషి చేయటం పట్ల ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, ఆర్‌డిఓ శ్రీనివాస్, తహసీల్ధార్ ఎండి ఇక్బాల్ పాల్గోన్నారు.

## రాష్ట్రస్థాయి యువనోత్సవాలకు ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 7 ప్రభాతవార్త :

జిల్లా యువజన సర్వీసుల శాఖ వారి ఆధ్వర్యంలో యువతలోని కళలను ప్రోత్స హించుటకు, వారిలో దాగివున్న కళాప్రావీణ్యతను, సాంస్కృతిక నైపుణ్యాన్ని వెలికితీయుటకు గాను జిల్లాస్థాయిలో యువజన ఉత్స వాలు నిర్వహించడం జరిగింది.

అందులో ఆర్ట్స్ కళాశాల నుంచి ఎన్ఎస్ఎస్ వలంటీర్లు గ్రూప్ జానపద గేయాల పోటీలలో ఎనిమిది మంది విద్యార్థులు ఎంపికైనారు. బీకాం నుంచి నవీన్ సతీష్‌నాయక్, విజయలక్ష్మి, పావని, నాగరాజు, మీనా, వెంకటేశ్, కృష్ణలను కళాశాల ప్రిన్సి పాల్ ప్రొఫెర్ బన్నఐలయ్య అభినందించి జిల్లాస్థాయి మెరిట్ సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈసందర్భంగా ప్రిన్సి పాల్ మాట్లాడుతూ జిల్లాస్థాయిలో ఎంపిక కాబడ్డ విద్యార్థులు రాష్ట్రస్థాయిలోని హైదరాబాద్‌లో జరిగేటువంటి యువజన ఉత్స వాల పోటీలోల పాల్గొంటారని పేర్కొన్నారు.

కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సి పాల్ హనుమంతు, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ మాదాసి కనకయ్య, జె.చందులాల్, డాక్టర్ డి.శ్రీనివాస్ పాల్గొన్నారు.



# నేలకొండపల్లిలో దొంగలు హల్‌చల్, ప్రజలు భేజార్

### -ఒకే రోజులో అయిదు దుకాణాలలో చోరీలు, రూ.1.50 లక్ష చోరీ





నేలకొండపల్లి, జనవరి 7 ప్రభాతవార్త:

ఇటీవల నేలకొండపల్లి మండలంలో వరుసగా దొంగతానాలు జోరుగా సాగుతున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర బెంబేలెత్తిపోతున్నారు. ఇళ్ళకు తాళ్ళాలు వేసుకుని పొరుగూళ్ళకు వెళ్ళాంటేనే ప్రజలు భయభ్రాంతులు వ్యక్తం చేస్తున్నారు. శనివారం తెల్లవారు జామున నేలకొండపల్లిలో వివిద దుకాణాలలో దొంగలు ఇళ్ళ తాళ్ళాలు, షట్టర్‌లు పగుల గొట్టి దాదాపు రూ.1.50 లక్ష నగదును దొచుకుపోయారు. స్ధానిక పిఎస్సా ర్ సెంటర్‌కు సమీపంలోని చెన్నయ్ అయ్యంగారి బేకరీ, వినీల క్లాత్ షోరూమ్, ఆర్‌కే మెటల్స్, ఒక మెడికల్ షాపులలో దొంగలు వెనక తలుపుల తాళ్ళాలు పగుల గొట్టి నగదు దోచుకుపోయారు. దొంగతనాల తతంగం సిసి కెమేరాలలో రికార్డు అయ్యింది. పోలీసుల పెట్రోలింగ్ లేకపోవడం, ఫ్రెండ్లీ పోలీస్ అంటూ పోలీసు సిబ్బంది స్టేషన్‌కు పరిమతమౌవ్వడంతో దొంగలు హల్‌చల్ సాగిస్తోన్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. పొలాలలో దొంగలు పడి విద్యుత్ మోటార్‌లు ఎత్తుకుని పోతున్నా పట్టించునే నాధుడే కరువైనాడని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పోలీసుశాఖ స్పదించి పోలీస్ పెట్రోలింగ్‌తో పాటు నిఘా పెంచి దొంగతనాలు అరికట్టడమే కాక, చోరీలకు పాల్పడిన వారిని పట్టుకుని నష్ట పోయిన భాదితులకు న్యాయం చెయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## రూ. 1 కోటి 45 లక్షలతో మోడ్రన్ దోబీ ఘాట్, సంయుక్త పంక్షన్ హాల్



సత్తుపల్లి, జనవరి 07, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం వివిధ కులాల వారికి కమ్యూనిటీ హాల్స్ నిర్మాణాలకు మంజూరు చేస్తూ మరియు నిర్మించిన భవనాల్లో సభలు, సమావేశాలు, శుభకార్యాలు మరియు ఆయా కులాల ప్రతినిధులు ఉపయోగించుకునేందుకు సీఎం కేసీఆర్ పెద్ద మనుసుతో వీటి నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తున్నారని ఎమ్మెల్యే సండ్ర అన్నారు. సత్తుపల్లిలో పట్టణ రజకుల విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి కేసీఆర్ రూ. 1 కోటి 45 లక్షలతో మోడ్రన్ దోబీఘాట్ మరియు సంయుక్త పంక్షన్ హాలు నిర్మాణాలు మంజూరు చేశారని, ఇట్టి నిర్మాణాల కోసం శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రజక సంఘం నాయకులతో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చర్చించారు. రజకుల కుల వృత్తిని అభివృద్ధి పరిచే విధంగా వారి సమావేశాలు, శుభ కార్యాలకు వినియోగించుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో అధునాతన సౌకర్యాలతో సత్తుపల్లిలో దోబీ ఘాట్ సంయుక్త పంక్షన్ హాలు నిర్మించ తలపెట్టినట్లు ఇట్టి నిర్మాణాలపై రజక కుల నాయకులతో చర్చించి వారి అభిప్రాయాలను ఎమ్మెల్యే తీసుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలోని సిరిసిల్లలో నూతనంగా అధునాతన సౌకర్యాలతో ఏర్పాటు చేసిన దోబీ ఘాట్ తరాహాలో సత్తుపల్లిలో అదే తరాహాలో నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆ సంఘం నాయకులతో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థచైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె.రఫి, మల్లూరు అంకం రాజు, మండల యూత్ అధ్యక్షులు వల్లభనేని పవణ్ మరియు రజక సంఘాల నాయకులు బెల్లంకొంద రాము, నిమ్మటూరి రామకృష్ణ, రిటైర్డు ఫారెస్టు ఉద్యోగి జి. కృష్ణ, (జికె), మల్లికంటి శ్రీను, చింతల సత్యనారాయణ, నిమ్మగడ్డ శ్రీకాంత్, పంతంగి సాంబ, సోమయ్య, వి. నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## 8 కోడిపందాలు ఆడిన, చూసినా కేసులు నమోదు



పెనుబల్లి, జనవరి 7, ప్రభాతవార్త

కోడిపందాలు ఆడిన, చూసిన కేసులు నమోదు చేస్తామని సత్తుపల్లి రూరల్ సీఐ హనోక్ హెచ్చరించారు. శనివారం ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పేకాట ఆడినా, కోడి పందాలు ఆడుటకు మామిడి తోటలు ఇచ్చిన యజమానిపై నేరపూరితమైన కేసులు నమోదు చేస్తామని సీఐ హనోక్ హెచ్చరించారు.



## టైలర్ కుటుంబానికి ఆర్ధిక సాయం

సత్తుపల్లి, జనవరి 07, ప్రభాతవార్త:

పట్టణానికి చెందిన టైలర్స్ యూనియన్ మండల కార్యదర్శి గొల్లమందల నాగరాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. నాగరాజు కుటుంబానికి రూ.7 వేలు టైలర్స్ యూనియన్ పట్టణ అధ్యక్షులు షేక్. పాషా ఆర్ధిక సహాయంగా అందజేశారు ఈ కార్యక్రమంలో ఎండి. ఆసీఫ్, పట్టణ కార్యదర్శి బుడే, పట్టణ మాజీ అధ్యక్షులు టిప్ టాప్ టైలర్, వేదులాపుర వెంకటేశ్వరరావు,డిఎన్ దారి, ఉపేంద్ర చారి, నాగేశ్వరరావు చారి, తదితరులు పాల్గొన్నారు.

## సంతాప సభ గోడ పత్రిక ఆవిష్కరణ

తల్లాడ, జనవరి 7, ప్రభాతవార్త

అన్నారుగూడెం గ్రామంలో అరుణోదయ సాంస్కృతి సమైక్య రాష్ట్ర సహాయ కార్యదర్శి, ఖమ్మం జిల్లా అధ్యక్షులు అరుణోదయ సుబ్బారావు అన్న సంతాప సభ తిరుమలాయపాలెం మండలం తెట్టెలపాడు గ్రామంలో ఈ నెల 11వ తేది ఉదయం గం. 10.00లకు జరగనుందని, సంతాప సభను జయప్రదం చేయాలని శనివారం గోడపత్రికను ఆవిష్కరించారు.

## పురుగుమందు సేవించి వ్యక్తి మృతి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మండల పరిదిలోని చిన్నబండిరేవు గ్రామానికి చెందిన బోడ ఉప్పలయ్య (48) అనే వ్యక్తి పురుగుమందు సేవించి శనివారం మృతిచెందాడు. మృతుడి భార్య ఉప్పలమ్మ స్థానిక పోలీసు స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు వివరాలు ఇలా ఉన్నాయి .. మృతుడు ఉప్పలయ్య కూలీ పని చేస్తూ ఇంట్లో డబ్బులు ఇవ్వకుండా తాగుడుకు బానిసై ఉండేవాడని, ప్రతి రోజు త్రాగి ఇంటికి వచ్చి అన్నం కూడా తినకుండా నిద్ర పోవడంతో బలహీనంగా తయారయ్యాడని, ఈ క్రమంలో శనివారం మద్యం త్రాగి ఇంటికి రాగా తాను కూలీ పనులకు వెళ్ళానని ఉదయం సుమారు 11 గంటల ప్రాంతంలో ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో వ్యవసాయ పనుల కోసం ఇంట్లో ఉంచిన పురుగుమందును త్రాగి బయటకు వచ్చి పురుగుమందు త్రాగానని అరవడంతో చుట్టుపక్కల ఉన్నవారు సమాచారం అందించగా నేను ఇంటికి వెళ్ళి చూడగా నా భార్త నోటిలో నురగలు కక్కుతూ అపస్మారత స్థితిలో ఉన్నాడని, చికిత్స నిమిత్తం అతడిని భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతిచెందాడని, కేవలం త్రాగిన మైకంలో పురుగుమందు త్రాగి మృతిచెందాడని మృతిని భార్య ఉప్పలమ్మ ఫిర్యాదు చేసింది. దీంతో దుమ్ముగూడెం ఎస్సై రవికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సాంబశివరావుకు ఎఎస్సైగా పదోన్నతి

తల్లాడ, జనవరి 7, ప్రభాతవార్త



తల్లాడ పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వరిస్తున్న ఎడ్లపల్లి సాంబశివరావుకు ఎఎస్సైగా పదోన్నతి కల్పిస్తూ సీపీ ఉత్తర్వులు జారీచేశారు. తల్లాడ పోలీస్‌స్టేషన్‌లో 2018 జులై నెలలో హెడ్ కానిస్టేబుల్‌గా విధుల్లో చేరిన సాంబశివరావు ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను సమర్ధవంతంగా పనిచే శారనే పేరుంది. దాదాపు నలుగురు ఎస్సైల వద్ద పనిచేసి మన్ననలు పొందారు. పోలీస స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల సమస్యలను సున్నితంగా తనదైన శైలిలో పరిష్కరించే వారు. వీటన్నంటిని గుర్తించిన జిల్లా ఉన్నతాధికారులు ఆయనకు ఎఎస్ఐగా పదోన్నతి కల్పించారు. పదోన్నతి రావడం పట్ల ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. విధి నిర్వహణలో తన వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తున్నాని, ఎఎస్ఐగా పదోన్నతి రావడం పట్ల ఆయన జిల్లా అధికారులతో పాటు ఎస్సైకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## మద్యానికి బానిసైన భర్త.... మనస్ధాపం చెంది భార్య ఆత్మహత్య

కామేపల్లి, జనవరి 7 ప్రభాతవార్త:

భర్త మద్యానికి బానిస కావడంతో భార్య ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో చోటుచేసుకుంది.ఎస్సై అన్నం కిరణ్‌కుమార్ కథనం మేరకు....దూగుంట్ల మంగమ్మ (34) భర్త వీరభద్రం మద్యానికి బానిస అయ్యాడు.మద్య సేవించవద్దని పలుమార్లు భర్తకు విన్నవించినా ఫలితం లేకపోవడంతో మనస్దాపం చెంది భార్య బాత్రూంలో ఉరి వేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది.దీంతో కుటుంబీకులు చికిత్స నిమిత్తం ఖమ్మం వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది.మృతురాలికి ఇరువురు కుమారులు కలరు.మాతృమూర్తి మరణంతో వారు బోరున విలపించారు.ఈ సంఘటన వివరాలను పేర్కొంటూ స్ధానిక పోలీస్ స్టేషన్‌లో శనివారం మృతురాలి సోదరుడు కానుగుల వేణు ఫిర్యాదు చేయడంతో మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు.

## ఆంగ్ల భాషా పరిజ్ఞానం అందరికి అవసరం



కామేపల్లి, జనవరి 7 ప్రభాతవార్త:

సమాజంలో విద్య, ఉద్యోగ, శాస్త్ర, సాంకేతిక, వైద్య తదితర ఇతర రంగాలన్నీ ఆంగ్లంతో ముడిపడి ఉన్నాయని ఈ నేపథ్యంలో ఆంగ్ల భాషా పరిజ్ఞానం నేడు అందరికి అవసరమని కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.ఉమాశంకర్ అన్నారు.శనివారం పాఠశాలలో ఈఎల్‌టీఎ ఇంగ్లీషు లాంగ్వేజ్ టెక్నాలజీ అసోసియేషన్ తెలంగాణ టీఎస్ ఎస్‌సిఇఆర్‌టి ఆధ్వర్యంలో నిర్వహించిన స్పెల్ విజార్డ్, స్టోరీ టెల్లింగ్ కాంపిటేషన్ పోటీలను ప్రారంభిస్తూ అందరికి నేడు ఆంగ్లం అత్యవసరమని పేర్కొన్నారు.మండలం లోని 8,9వ తరగతి విద్యార్ధులకు ఈ పోటీ పరీక్షలు నిర్వహించారు.వివిధ పాఠశాలల విద్యార్ధులు పాల్గొన్నారు.స్టోరి టెల్లింగ్ విభాగంలో డి.భవ్య ఎంజెపల్లి ప్రథమ బహుమతి సాధించగా, బి.వసంత బాసిత్‌నగర్ ద్వితీయ బహుమతి సాధించగా, స్పెల్ విజార్డ్ విభాగంలో ఎం.అక్షిత్ నాయక్ జడ్పీఎస్ఎస్ పొన్నెకల్ మొదటి బహుమతి, ఎ.మానస జడ్పీఎస్ఎస్ ఎంజెపల్లి ద్వితీయ బహుమతి సాదించారు.ఈ సందర్భంగా ఇంగ్లీష్ లెక్చరర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల న్యాయ నిర్ణేతగా దేవరకొండ రాణి వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయశ్రీ, పద్మ, వసంత తదితరులు పాల్గొన్నారు.

## బడి బయట పిల్లలను గుర్తించేందుకు ఇంటింటా సర్వే



కామేపల్లి, జనవరి 7 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం గోవింద్రాల కాంప్లెక్స్ పరిధిలోని గ్రామాల్లో ఎంఈవో కొత్తపల్లి వెంకటేశ్వర్లు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జెట్టి రాంబాబు ఆదేశాల మేరకు శనివారం ఇంటింట సర్వే నిర్వహించిన్నట్లు ఆ కాంప్లెక్స్ సీఆర్పీ భూక్యా రమేష్ తెలిపారు.బడి బయట పిల్లలను గుర్తించేందుకు ప్రత్యేకంగా ఈ సర్వేను నిర్వహించిన్నట్లు తెలిపారు.ప్రతి ఇంటికి వెళ్లి బడి బయట పిల్లలను గుర్తించేందుకు వివరాలను సమగ్రంగా సేకరిస్తున్నట్లు తెలిపారు.బడిఈడు పిల్లలందరు బడిలోనే ఉండాలని,బడిబయట పిల్లలను బడిలో చేర్పించాలని కోరారు.బాలకార్మిక వ్యవస్థ నియంత్రణకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని కోరారు.బాలల బంగారు భవిత అందరి లక్ష్యం కావాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,పిల్లలు,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## శ్రీముత్యాలమ్మ జాతర వాల్ పోస్టర్‌లు ఆవిష్కరణ

### -ఆవిష్కరించిన దుమ్ముగూడెం సీ.ఐ దోమలరమేష్


*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారి 22వ జాతర వాల్‌పోస్టర్‌లను దుమ్ముగూడెం సీ.ఐ దోమల రమేష్ శనివారం ఆవిష్కరించారు. శ్రీముత్యాలమ్మ ఆలయ ఆవరణలో ఆలయ కమిటీ చైర్మన్ చుక్కా గణేష్‌రెడ్డి, కమిటీ సభ్యులు గ్రామస్తుల ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్‌ల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. శ్రీముత్యాలమ్మ అమ్మవారి 22వ జాతర ఫిబ్రవరి 06వ తేదీ నుండి 14వ తేదీ వరకు 9 రోజుల పాటు నిర్వహించేందుకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లను సిద్ధం చేస్తుంది. వాల్‌పోస్టర్‌లు ఆవిష్కరించిన అనంతరం సీ.ఐ దోమల రమేష్ మాట్లాడుతూ .. ఎంతో చరిత్ర కలిగిన అమ్మవారి దేవాలయంలో రెండు సంవత్సరాలకు ఒక్కసారి నిర్వహిస్తున్న జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆలయ కమిటీకి, గ్రామస్తులకు సూచించారు. చైర్మన్ చుక్కా గణేష్‌రెడ్డి మాట్లాడుతూ .. ఫిబ్రవరి నెలలో నిర్వహిస్తున్న అమ్మవారి జాతరకు అదిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి తమ మొక్కుబడులు చెల్లించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యలమంచి శ్రీనుబాబు, కొత్తూరు సీతారామారావు, కెల్లా వేణుగోపాల్, వాగె వెంకటేశ్వరరావు, కెల్లా శ్రీరాములు, దల్లి అప్పలరెడ్డి, మీసాల అప్పాజీ, తదితరులు పాల్గొన్నారు.

## గద్దమడుగు వలస గ్రామంలో పర్యటించిన జిల్లా మలేరియా అధికారి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండల పరిధిలోని ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు గ్రామమైన వలస గొత్తికోయ గ్రామం గద్దమడుగు గ్రామాన్ని జిల్లా మలేరియా అధికారి గొంది వెంకటేశ్వర్లు శనివారం సందర్శించారు. ఇటీవల గ్రామంలో ఒక మలేరియా కేసును గుర్తించడంతో ఆయన తన వైద్యసిబ్బందితో కలిసి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడుతూ .. వైద్యఆరోగ్యశాఖ ప్రజలకు అందించిన దోమ తెరలను వాడాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుని నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, జ్వరం వచ్చిన ప్రతి ఒక్కరు రక్తపరీక్షలు చేయించుకొనుటకు సమీప ఆరోగ్య కేంద్రం వద్దకు రావాలని ఆయన తెలిపారు. గ్రామంలో ఇటీవల మలేరియా పాజిటివ్ వచ్చిన ఇంట్లో అందరికి కాంటాక్ట్ బ్లడ్ కలెక్షన్ నిర్వహించారు. చుట్టూ ఉన్న వాగులను, చెరువులను సందర్శించి అందులో దోమల లార్వాను గుర్తించి యాంటీలార్వా మందును చల్లించారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించి ఆరోగ్యంగా ఉండాలని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా కో.ఆర్డినేటర్ పీ.కృష్ణయ్య, రామకృష్ణ, హెల్త్ అసిస్టెంట్ నర్సింహారావు, ఆశావర్కర్‌లు ఉమా, సుభద్ర, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష,కార్యదర్శులను నియమించిన పొదెం వీరయ్య

*భద్రాచలం ప్రభాతవార్త:*



భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మరియు భద్రాచల శాసనసభ్యులు పొదెం వీరయ్య ఆదేశానుసారం జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్ భద్రాచల మైనార్టీ సెల్ మహిళా అధ్యక్షురాలుగా ఎస్‌కే.వసిమా, మైనార్టీ సెల్ సెక్రటరీగా ఎస్‌కే.హసీన, బూర్గంపహాడ్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా మహబూబ్ ఆలీని నియమించారు. ఈ సందర్భంగా ఎన్నిక కాబడిన మైనార్టీ సెల్ నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో మైనార్టీలను గౌరవించదగ్గ పార్టీ ఏదన్నా ఉందంటే అది ఒక్క కాంగ్రెస్ పార్టీ అని, మాపై ఉన్న నమ్మకంతో మాకు ఈ బాధ్యతలు అప్పగించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పొదెం వీరయ్యకి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అహ్మద్‌ఖాన్‌కి కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరేళ్ళ నరేష్, టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిరేల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బలుసు నాగసతీష్, సరేళ్ళ వెంకటేష్, మహిళా కాంగ్రెస్ నాయకులు పందాల సరిత, కుమారి పాల్గొన్నారు.

## దుమ్ముగూడెం ఎంపీడీవో, ఎంపీవోలకు కలెక్టర్‌చే సన్మానం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



ఇటీవల భద్రాచలం విచ్చేసిన భారత రాష్ట్రపతి ద్రౌపతిముర్మ పర్యటన, ముక్కోటి ఏకాదశి ఉత్సవాలలో తమకు అప్పగించిన బాధ్యతలను బాధ్యతగా నిర్వహించినందుకు గాను దుమ్ముగూడెం ఎంపీడీవో చంద్రమౌళి, ఎంపీవో ముత్యాలరావులను జిల్లా కలెక్టర్ అనుదీప్ శనివారం సన్మానించి ప్రశంసాపత్రాలను అందించారు. కొత్తగూడెం కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో ఈ సన్మానం జరిగింది. ఉన్నతాధికారులు ఆదేశాల ప్రకారం దుమ్ముగూడెం మండలానికి చెందిన ఈ ఇద్దరి అధికారులు నిర్వహించిన బాద్యతలను గుర్తించిన కలెక్టర్ అనుదీప్ ప్రశంసించారు. కలెక్టర్‌చే సన్మానం ప్రశంసాపత్రాన్ని అందుకున్న దుమ్ముగూడెం ఎంపీడీవో చంద్రమౌళి, ఎంపీవో ముత్యాలరావులను పలువురు అధికారులు, రాజకీయ నాయకులు అభినందించారు.

## దొంగలు పట్టివేత

### -నిందితులను రిమాండ్‌కు తరలింపు

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



బూర్గంపహాడ్ మండలం సారపాక పట్టణంలో శనివారం ఉదయం వాహనాలు తనిఖీ చేస్తుండగా పోలీసు వారిని గమనించి ఇద్దరు వ్యక్తలు అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపించగా వారిని పోలీస్ వారు వెంబడించి పట్టుకొని విచారించాగా వారు వాంకుడోత్ సాయి సారపాక గాంధీనగర్, చల్లా వెంకటేశ్వర్లు అన్నపురెడ్డిపల్లికి చెందిన వ్యక్తులుగా గుర్తించారు. వీరు ఇరువురు జల్సాలాకు అలవాటుపడి వారు గత సంవత్సరం మార్చిలో సారపాక రాజీవనగర్ నందు ఎవరూ లేని ఇంటిని చూసి ఇంటి తాళ్లాలు పగలుగొట్టి బంగారం, వెండి వస్తువలు దొంగిలించారని ఒప్పుకున్నారని, వీరు దొంగిలించిన వస్తువులను పోలీస్ వారు స్వాధీనం చేసుకున్నట్లు. వీటి విలువ సుమారు రూ.4 లక్షలు ఉంటుంది తధనాంతరం వీరిని రిమాండ్‌కు తరలించారు. వీరిని పట్టుకోవడానికి చాకచక్యంగా వ్యవహరించిన బూర్గంపహాడ్ పోలీసులను ఉన్నతధికారులు అభినందించారు.

## మానవత్వాన్ని చాటుకున్న శ్రీ సురక్ష హాస్పిటల్ డైరెక్టర్ డా.లోకేష్

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



బూర్గంపహాడ్ మండలం మణుగూరు క్రాస్ రోడ్‌లో శ్రీ మణికంఠ శివగంగ వాటర్ వాహనంకు యాక్సిడెంట్ జరగడంతో వాటర్ వాహనం యొక్క డ్రైవర్ ప్రమాదానికి గురి అయ్యి స్పృహ కోల్పోయి రోడ్డు మీద పడి ఉండడాన్ని అటుగా వస్తున్న శ్రీ సురక్ష హాస్పిటల్ డైరెక్టర్ ప్రమాదానికి గురైన వ్యక్తిని పల్స్, ముక్కు, ఇయర్ బ్లసింగ్‌ను పరిశీలించి వ్యక్తి యొక్క పరిస్థితి బాగానే ఉందని, వైద్యం కొరకు హాస్పిటల్‌కు తరలించాలని సూచించారు. అలాగే 108 వాహనానికి కూడా సమాచారాన్ని అందించారు. ప్రమాదానికి గురైన వ్యక్తిని ఆటోలో భద్రాచలం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## విద్యుత్ మీటర్, మోటార్ చోరీపై కేసు నమోదు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని కన్నాపురం గ్రామపరిధిలో ఉన్న సర్వే నెంబర్ 18/3 పొలంలో ఉన్న సబ్‌మెర్సిబుల్ మోటార్, కరెంటు మీటర్‌ను డిశంబర్ 28వ తేదీ రాత్రి గుర్తుతెలియని దుండగులు దొంగలించారని ఆ పొలంకు సంబంధించిన రైతు బానోతు బావురియా దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. వాటి విలువ సుమారు రూ.11వేలు ఉంటుందని రైతు ఫిర్యాదు చేయగా దుమ్ముగూడెం ఎస్సై రవికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ధాన్యం కొనుగోలు జాప్యంపై జాయింట్ కలెక్టర్ దృష్టికి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

మండలంలోని చిన్నబండిరేవు గ్రామంలో జీసీసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రంలో కొన్ని రోజులుగా రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయకపోవడంపై దుమ్ముగూడెం జడ్పీటీసీ తెల్లం సీతమ్మ చరవాణి ద్వారా జాయింట్‌కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు. రైతులు తీసుకువస్తున్న ధాన్యం మచ్చ వస్తుందని, మిల్లర్లు దిగుమతి చేసుకోవడం లేదని అనేక సాకులు పెడుతూ రైతుల వద్ద ధాన్యాన్ని సేకరించడం లేదని, మిల్లర్లు చేస్తున్న చర్యలను జాయింట్ కలెక్టర్ దృష్టికి ఆమె తీసుకువెళ్ళారు. దీంతో జేఈ వెంకటేశ్వరరావు స్పందిస్తూ మిల్లర్లతో మాట్లాడామని, ధాన్యం కొనుగోలులో ఎటువంటి జాప్యం ఉండదని, రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని, రైతులు ఎవ్వరూ దళారులకు అమ్ముకోవద్దని ఆయన జడ్పీటీసీకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తునికా కామేష్, కొమ్ము రంజిత్‌కుమార్, పిట్ట శ్రీనివాసరావు, ఎం.శ్రీనుబాబు, మందా హరిబాబు, గోనె ఉపేంద్ర, నాగేశ్వరరావు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



# స్పెల్ విజార్డ్, స్టోరీ టెల్లింగ్ కాంపిటీషన్ నిర్వహణ

బోనకల్, జనవరి 7, ప్రభాతవార్త :
తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేసనల్ రీచర్చ్ అండ్ ట్రెనింగ్, భారతీ ఫౌండేషన్ సౌజన్యంతో ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ తెలంగాన వారి ఆధ్వర్యంలో శనివారం బోనకల్ మండల స్థాయిలో ఈఎల్‌టీఏ మండల కన్వీనర్ కె శ్రీనివాసరావు, కో కన్వీనర్ శ్రీహరి, శంకర్‌ల ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ రావినూతల లో స్పెల్ విజార్డ్, స్టోరీ టెల్లింగ్ కాంపిటీషన్‌ను నిర్వహించారు. ఈ ప్రారంబోత్సవానికి ముఖ్య అతిథిగా చలపతిరావు పాల్గొని పిల్లలందరూ ఇంగ్లీష్ భాషలో పట్టు సాదించేందుకు ప్రయత్నం చేయలని, అందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా



ఉంటాయని తెలిపారు. ఈ కాంపిటేషన్‌లో విజేతలుగా స్పెల్ విజార్డ్‌లో ప్రథమ స్థానం బి రాహుల్ ఇంగ్లీష్ మీడియం 9వ తరగతి జడ్పీఎస్ఎస్ ఆళ్ళపాడు , ద్వితీయ స్థానం ఆర్ రిత్విక 9వ తరగతి ఇంగ్లీష్ మీడయిం జడ్పీఎస్ఎస్ జానకిపురం, స్టోరీ టెల్లింగ్ విభాగంలో ప్రథమ స్థానం ఎన్ ప్రణవి 8వ తరగతి తెలుగు మీడియం జడ్పీఎస్ఎస్ మోటమఱ్రి, ద్వితీయ స్థానం పి శ్రీవల్లి 8వ తరగతి ఇంగ్లీష్ మీడియం జడ్పీఎస్ఎస్ రావినూతల విద్యార్థులు విజయం సాధించి ఈ నెల 29వ తేదీన జిల్లా స్థాయిలో జరిగే కాంపిటీషన్‌కు అర్హత సాధించారు. వీరికి మెమెంటోస్, సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో బోనకల్ స్కూల్ కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ రత్నకుమారి, జానకిపురం స్కూల్ కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ హరిప్రసాద్, రావినూతల పాఠశాల హెడ్‌మాస్టర్ శ్రీనివాసరావు,అలాగే ఇంగ్లీషన ఉపాధ్యాయులైన బాలస్వామి, ముంతాజ్, పుష్పవల్లి, సీహెఛ్ వెంకటేశ్వర్లు, సునీత, రోజా, జానకమ్మ, రత్నకుమారి, రవికిరణ్‌లు పాల్గొన్నారు.

# పర్ణశాలలో స్వామి వారి పునర్వసు కళ్యాణం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీసీతారామచంద్రస్వామి వారి పునర్వసు కళ్యాణం శనివారం వైభవంగా నిర్వహించారు. ప్రతి నెల స్వామి వారి జన్మనక్షత్ర పునర్వసు నక్షత్రం రోజున పర్ణశాలలో స్వామి వారి కళ్యాణాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ క్రమంలో ఉత్సవమూర్తులను ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన మండపంలో కూర్చోబెట్టి శాస్త్రయుక్తంగా శ్రీసీతారామచంద్రస్వామివారి పునర్వసు కళ్యాణాన్ని వేదపండితులు నిర్వహించారు. పర్ణశాలకు విచ్చేసిన యాత్రికులతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన పలువురు భక్తులతో పాటు స్వామి వారి కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం దేవాలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నమ్మాళ్వారుల పరంపదోత్సవ కార్యక్రమం పర్ణశాల దేవాలయంలో వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్స వాలలో భాగంగా నమ్మాళ్వారుల వారి పరంపదోత్సవ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఇరామాన్ సూక్తంతో పర్ణశాల దేవాలయంలో వైకుంఠ అధ్యయనోత్సవ





కార్యక్రమాలు పరిసమాప్తమైనట్లు ఆలయ అదికారులు తెలిపారు. ధనుర్మాస వ్రత మహోత్సవాలలో భాగంగా శనివారం స్వామివారికి 22వ పాశురాన్ని విన్నవించారు. ఈ నెల 14వ తేదీన ధనుర్మాస పూర్తి కానుండడంతో 11వ తారీఖున స్వామివారికి కూడారై మహోత్సవాలు, 14వ తేదీన గోదాకళ్యాణం జరుగుతుందని ఆలయ అధికారులు తెలిపారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం

సారపాక, ప్రభాతవార్త:
రోటరీ క్లబ్ ఇన్ భద్రా వారి ఆధ్వర్యంలో సారపాక గాంధినగర్‌లోని శ్రీ సత్యసాయి మోడల్ స్కూల్, ముసలమాడుగులోని ఎంపిపి స్కూల్, బూర్గంపహాడ్‌లోని జెడ్‌పిజిహెచ్ఎస్ పాఠశాలలో మా ఈన్‌టి హాస్పిటల్ వారిచే శనివారం ఉచిత ఈన్‌టి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిషప్ ఘోష్ మాట్లాడుతూ.. రోటరీ



సేవలో భాగంగా ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 400ల మంది విద్యార్థులకు ఉచిత ఈఎన్‌టి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు టీఎస్ భాస్కర్‌రావు, రోటరీ క్లబ్ కార్యదర్శి టి.విజయ్‌కుమార్,అమృతాసింధు, షేక్‌బాషా, సుధాకర్‌రెడ్డి, సాయిరామ్, సూర్యనారాయణ, కిషోర్, మర్దనా శ్రీను, కథర్ వలీ, చాంద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలలోకి తీసుకెళ్ళాలి

చర్ల ప్రభాతవార్త:
చర్ల మండల కేంద్రంలో శనివారం అసెంబ్లీ కన్వీనర్ త్రినాధరావు అధ్యక్షతన జరిగిన భారతీయ జనతా పార్టీ పోలింగ్ బూత్ కమిటీ సభ్యుల సమ్మేళన కార్యక్రమానికి అసెంబ్లీ పాలక్ యాపా సీతయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రభుత్వ వైపల్యాలను ప్రజలలోకి తీసుకెళ్లి, సంస్థాగతంగా పార్టీని అభివృద్ధి చేయాలని బూత్ కమిటీల సభ్యులకు సూచించారు. రానున్నది బిజెపి ప్రభుత్వమేనని, పదవులతో పని లేకుండా ప్రతీ కార్యకర్త ప్రతీ రోజు కొంత సమయం పార్టీ అభివృద్ధికి కేటాయిస్తే భద్రాచలంలో బిజెపి జెండా ఎగరటం ఖాయమని తెలిపారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే కుంజ సత్యవతి మాట్లాడుతూ.. పోడు భూముల విషయంలో నిరుపేద ఆదివాసీల పట్ల ప్రభుత్వ



నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, ఇసుక, బద్యం, భూదందాలు, దళారుల కోసమే రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, రానున్న ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి రాష్ట్ర పార్టీ దృష్టి పెట్టిందని కాబట్టి ప్రతి కార్యకర్త పార్టీ అభివృద్ధికి సీనియర్ నాయకులను సమన్వయం చేసుకుని పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ బిట్రగుంట క్రాంతికుమార్, ఎంపీపీ, గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చెరుకూరి సతీష్‌కుమార్, మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రం రాజు, ఉపాధ్యక్షులు సీతారామరాజు, కార్యదర్శులు నిడదవోలు నాగబాబు, జాడీ లక్ష్మి, కార్యవర్గ సభ్యులు సంతపూరి సురేష్, గూనూరి రమణ, రామెళ్ల రాజశేఖర్ చర్ల మండల అధ్యక్షులు నక్కా కన్నారావు, భద్రాచలం మండల అధ్యక్షులు రామమోహన్‌రావు, ప్రధాన కార్యదర్శులు పొగాకు పూర్ణచంద్, బత్తుల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు ముత్తారం రత్తయ్య, సీనియర్ నాయకులు సాధన లోకనాథం సున్నం గంగరాజు, రాచకొండ అనిల్‌కుమార్, నాగేంద్రయ్య, తరుణ్‌రెడ్డి, ఎస్డీ.యాకూబ్, హుస్సేదుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## గోర్‌మాటి సమ్మేళనం విజయవంతం చేయండి

పాల్వంచ, జనవరి 7 - ప్రభాతవార్త:
ఆదివారం జరిగే గోర్‌మాటి సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రమేష్‌రాథోడ్ పిలుపునిచ్చారు. శనివారం పాల్వంచలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... జూలూరుపాడు మండలంలో ఈ నెల 8వ తేదీ ఆదివారం నాడు ఈ కార్యక్రమం ఉంటుందని, సింగర్ మంగ్లీలు పాల్గొంటున్నారని, బంజారా జాతి ఐక్యత, చైతన్యం కోసం చేపట్టే ఈ కార్యక్రమంలో విద్యార్థి, ఉద్యోగ, యువజన సంఘల నాయకులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ భూక్యా దేవీలాల్, బానోత్ రాములు నాయక్, దుర్గా ప్రసాద్, బాబూరావు, మోహన్ కుమార్, మాలోత్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 317జీఓను వెంటనే రద్దు చేయాలి

గార్ల, జనవరి7 ప్రభాతవార్త:
రాష్ట్రప్రభుత్వం 317జీఓను విడుదల చేసి ఉపాధ్యాయులని ఇబ్బందులకు గురిచేసి నేటిక సంవత్సరం కావస్తుందని తక్షణం జీఓను రద్దుకు పూనుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నెహ్రూసెంటర్‌లో 317జీఓను రద్దుచేయాలని నిరసన కార్యక్రమం చేపట్టారు.




## ఆరోగ్య సిబ్బంది హెడ్ క్వార్టర్‌లోనే ఉండాలి : డీఎంహెచ్‌వో



మధిర, జనవరి 7, ప్రభాతవార్త :
ప్రతి ఉద్యోగి తాము పనిచేసి చోట నివాసం ఉండి సంపూర్ణ ఆరోగ్య సేవలు అందించాలని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అదికారిణి డా॥ మాలతీ అన్నారు. దెందుకూరు పీహెచ్‌సిని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు పరిశీలన, ఫీల్డ్ సిబ్బంది పారా మెడికల్ సిబ్బంది వివరాలను డా॥ పృధ్వీరాజ్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఉద్యోగి తాము పనిచేసే చోట నివాసం ఉండి సంపూర్ణ ఆరోగ్య సేవలు అందించాలన్నారు. టీ హబ్‌కు ఎక్కువ శాతం రక్త శాపిల్ సేకరించి పంపాలని సిబ్బందికి సూచించారు. కంటి వెలుగు ప్రోగ్రాంపై పారామెడికల్ సిబ్బంది గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలని, హాస్పిటల్‌లో డెలివరీల సంఖ్య పెంచాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి వెంట మధిర సీహెచ్‌సి వైద్యాధికారి వెంకటేష్, డా॥ సురేష్‌లు పాల్గొన్నారు. టీకాలు నిల్వ కేంద్రాన్ని పరిశీలన చేసి పీహెచ్‌సికి వచ్చిన షుగర్ పెషెంట్‌తో మాట్లాడి షుగర్, బీపీ మందులు ఇప్పించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ ఆరోగ్య సిబ్బంది లంకా కొండయ్య, స్టాఫ్ నర్స్ రజని, సృజన, ఎల్టి నరేంద్ర, ఫార్మాసిస్ట్ వీనిలా, ఎఎన్ఎంలు రాజేశ్వరి, అరుణ పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థుల పట్ల మరింత శ్రద్ధ అవసరం

మధిర,జనవరి 7, ప్రభాతవార్త :



10వ తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరమని జిల్లా విద్యాశాఖాధికారి ఉపాధ్యాయులకు సూచించారు. శనివారం మధిర మున్సిపాలిటీ పరిధిలోని హరిజనవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డీఈవో సోమశేఖర్‌శర్మ మధిర మండల ఎంఈవో వై ప్రభాకర్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పాఠశాలలో జరుగుతున్న మన ఊరు - మన బడి పనులను పరిశీలించారు. తదుపరి 10వ తరగతి విద్యారుథ్రలను గణితం, జీవశాస్త్రం, భౌతికశాస్త్రం తదితర సబ్జెక్టులలో సామర్థ్యంలను పరిశీలించారు. విద్యార్థుల పట్ల మరీంత శ్రద్ధ తీసుకోవాల్సిందిగా 10వ తరగతి బోధించే ఉపాధ్యాయులకు సూచనలిచ్చారు. యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని, తదనుగుణంగా బోధన కొనసాగించాలని హెచెం, ఉపాధ్యాయులను ఆదేశించారు.

## బీటీ రోడ్లపై దమ్ము చక్రాలు తిరిగితే సీజ్ ఖాయం..

కల్లూరు, జనవరి 7, ప్రభాతవార్త
బీటీ రోడ్లపై దమ్ము చక్రాలు తిరిగినట్లైతే అట్టి ట్రాక్టర్‌ను సీజ్ చేయడమే కాకుండా, అట్టి వాహన యజమానిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని, దమ్ము చక్రాలు తిరిగితే పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి విషయం చాలా గోప్యంగా ఉంచుతామని హనోక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బలుగూరి కొండలరావు, ఎఎస్సైలు చారి, పుల్లారావు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఐదు శాతం ఖచ్చితంగా కేటాయించాలి

కొత్తగూడెం, జనవరి 7 - ప్రభాతవార్త:
మైనార్టీ రుణాల్లో దివ్యాంగులకు ఐదుశాతం ఖచ్చితంగా కేటాయించాలని శనివారం జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి సంజీవరావుకు తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం సభ్యులు వినతి పత్రం అందించారు. టీవీపీఎస్ అధ్యక్షుడు గుండపనేని సతీష్ మాట్లాడుతూ... సుమారు నాలుగు సంవత్సరాల నిరీక్షణ తర్వాత ఇటీవల మైనార్టీ లోన్ల కోసం ధరఖాస్తులు ఆహ్వానించినప్పటికీ జిల్లా వ్యాప్తంగా 23 మండలాలకు కేవలం 70 యూనిట్లు మాత్రమే ఇవ్వడం బాధాకరమన్నారు. యూనిట్ల సంఖ్య మరింతంగా పెంచి అర్హత ఉన్న అందరికీ రుణాలు అందించి స్వయం ఉపాధితో ముందుకెళ్లేలా ప్రోత్సహించాలని కోరారు.




# సీసీ కెమేరాలను ప్రారంభించిన డీఎస్పీ వెంకటేశ్వరబాబు

చుంచుపల్లి, జనవరి 7 - ప్రభాతవార్త: మండలంలోని ఎన్‌కేనగర్ పంచాయతీ ఆవరణలో సీనియర్ సిటిజన్స్, గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సీసీ కెమేరాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఎస్పీ వెంకటేశ్వరబాబు, సీఐ రమాకాంత్, ఎస్సై సుమన్‌లు పాల్గొన్నారు. కొత్తగూడెం డీఎస్పీ చేతుల మీదుగా రిమోట్ కంట్రోల్ ద్వారా సీసీ కెమేరాలను ఎల్‌ఈడీ టీవీని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ... సీనియర్ సిటిజన్స్‌కు అభినందించారు. ఈ కెమేరాలు ఏర్పాటు చేయడం ద్వారా దొంగతనాలను అరికట్టవచ్చని, ముఖ్యంగా సీసీ కెమేరాలను ఏర్పాటు చేసిన ఈ



రోజే ఒక డ్రైనేజీ నిర్మాణ విషయంలో పనులకు ఆటంకం కలిగించి ఒకరిపై చేయి చేసుకున్న వ్యక్తిపై సీసీ ఫుటేజ్ ఆధారంగా చుంచుపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు. ఈ కెమేరాలను ప్రధాన కూడలిలో ఉపయోగించడం వల్ల అనేక కేసులను సీసీ కెమేరాలు ద్వారా ఛేదించామని, కావున మండలంలోని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఉన్న ప్రధాన కూడలిలో వీరిని ఆదర్శంగా తీసుకొని సీసీ కెమేరాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుగుణ, ఉప సర్పంచ్ మహేష్, వార్డు మెంబర్లు, రాజకీయ నాయకులు బిక్కసాని నాగేశ్వరరావు, కృష్ణయ్య, బాబు ప్రసాద్, మాధవరావు, ప్రసాద్, గోవిందరావు, బాబురావు, సత్యం, కోటేశ్వరరావులు పాల్గొన్నారు.

## గిరిజన బంధు పథకాన్ని వెంటనే అమలు చేయాలి

చుంచుపల్లి, జనవరి 7 - ప్రభాతవార్త:




గిరిజనబంధు మార్గదర్శకాలు విడుదల చేసి గిరిజన బంధు పథకాన్ని వెంటనే అమలు చేయాలని లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బానోత్ రమేష్ నాయక్ డిమాండ్ చేశారు. కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... వెంటనే ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు మార్గదర్శకాలు అమలు చేసి గిరిజన బంధు పథకాన్ని అమలు చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఇది అమలు జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో లావుద్యా రమేష్ నాయక్, వెంకన్న, భూక్యా సందీప్ నాయక్, రాజేష్ నాయక్, రాజా నాయక్, పరమేష్‌లు పాల్గొన్నారు.

## ఎస్సైని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

చుంచుపల్లి, జనవరి 7 - ప్రభాతవార్త:



మండలంలోని చుంచుపల్లి పోలీస్ స్టేషన్‌కు నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై సుమన్‌కు శుక్రవారం బీఆర్ఎస్ మండల యూత్ ప్రెసిడెంట్ రాజేష్ (కన్ని), కార్యదర్శి బొమ్మిడి శ్రీకాంత్‌ల ఆధ్వర్యంలో కలిసి శాలువ కప్పి సన్మానించారు. పుష్పగుచ్ఛాన్ని అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్వీ కో ఆర్డినేటర్ సంకుబాపన అనుదీప్, నాయకులు శ్రీకాంత్, అశోక్, కొండ పాల్గొన్నారు.

## యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా క్రీడలపై ఆసక్తి చూపాలి

పాల్వంచ, జనవరి 7 - ప్రభాతవార్త: సమాజంలో యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడలపై ఆసక్తి చూపాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఇటీవల మృతి చెందిన పాత పాల్వంచకు చెందిన ధర్మరాజుల అనీల్, పొదిల మనికృష్ణల జ్ఞాపకార్థం వారి స్నేహితులు ఏకే అండ్ ఎంకే కప్ పేరుతో క్రికెట్ క్రీడలను నిర్వహిస్తున్నారు. శనివారం మొదటి రోజు సందర్భంగా క్రికెట్ పోటీలను కొత్వాలతో పాటు మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ ప్రారంభించారు. యువత ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు లోను కాకుండా సత్ప్రవర్తనతో మెలగాలన్నారు. కొత్వాల సత్యనారాయణ, బీఆర్ఎస్వీ నాయకులు బత్తుల మధుచంద్, పట్టణ అధ్యక్షుడు జూపల్లి దుర్గాప్రసాద్, పురుషోత్తం, సాయి, రఘువరన్, శ్యాం, వెంకటేశ్వర్లు, సందీప్, వీరభద్రంలు పాల్గొన్నారు.



## జిల్లా స్థాయి బోధనోపకరణాల మేళా ను విజయవంతం చేయాలి

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 7 - ప్రభాతవార్త:



తొలిమెట్టులో భాగంగా జిల్లాస్థాయిలో బోధనోపకరణాల ప్రదర్శన ఈ నెల 20వ తేదీన స్థానిక సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాలలో జరగనుందని, దీనిని అందరూ విజయవంతం చేయాలని జిల్లా ఎకడమిక్ కో ఆర్డినేటర్ నాగరాజశేఖర్ అన్నారు. ఈ ప్రదర్శనకు సంబంధించి జిల్లాస్థాయి సన్నాహక సమావేశం పాల్వంచ సరస్వతి శిశుమందిర్‌లో జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మండల స్థాయిలో డిసెంబర్, జనవరి నెలల్లో జరిగిన మండల మేళా నుంచి ఎన్నికైన బోధనోపకరణాలు, జిల్లాలో ప్రదర్శించనున్నారని, ఈ ప్రదర్శనలో 23 మండలాల నుంచి 460 ప్రదర్శనలు రానున్నాయని, వీటి నుంచి ఉత్తమంగా నిలిచిన పది ప్రదర్శనలు రాష్ట్ర స్థాయికి పంపబడతాయని అన్నారు. ఈ ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు సైదులు, సతీష్, కిరణ్, అన్ని కమిటీల కన్వీనర్లు పాల్గొన్నారు.

## మండలంలో ప్రత్యేక అధికారిణి పర్యటన

చుంచుపల్లి, జనవరి 7 - ప్రభాతవార్త:



మండలంలోని శ్రీ ఇంక్లైన్ పంచాయతీలో డివైడర్, ఏవెన్యూ, ఫుట్‌పాత్ ప్లాంటేషన్లకు వాటరింగ్ జరుగుతున్న విధానాన్ని మండల ప్రత్యేక అధికారిణి మెరుగు విద్యాలత సందర్శించి తగు సూచనలు చేశారు. మొక్కల సంరక్షణ జరగాలని, నాటిన ప్రతీ మొక్క బ్రతకాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సకినాల రమేష్, ఎంపీవో గుంటి సత్యనారాయణ, ఆంగోత్ మోతి, తదితరులు పాల్గొన్నారు.

## డీజీపీని కలిసిన ఎమ్మెల్యే వనమా

కొత్తగూడెం, జనవరి 7 - ప్రభాతవార్త:



ఇటీవల తెలంగాణ రాష్ట్ర డీజీపీగా బాధ్యతలు చేపట్టిన అంజనీకుమార్‌ను కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాన్ని అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## యువకుడిపై పోక్సో కేసు నమోదు

కొత్తగూడెం క్రైం, జనవరి 7 - ప్రభాతవార్త: మైనర్ బాలికలను బెదిరించి నగ్నంగా ఫోటోలు తీసి డబ్బులు డిమాండ్ చేయడంతో పాటు ఆమెను మానసికంగా వేదింపులకు గురి చేస్తున్న యువకుడిపై కొత్తగూడెం త్రీటౌన్ పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. అయితే ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గత ఏడాది జులై2వ తేదీన కొత్తగూడెం కూలీలైన్‌కు చెందిన బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న ఒ మైనర్ యువతిని ప్రేమించానని చెప్పి పాల్వంచలోని కిన్నెరసానికి తీసుకెళ్లి గణేష్ బస్తీకి చెందిన పానెం అవినాష్ అనే యువకుడు బలవంతంగా లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఆ సమయంలో సదరు బాలికను నగ్నంగా ఫోటోలు, వీడియోలు తీసాడు. అప్పటి నుంచి సదరు యువతిని వేదింపులకు గురి చేస్తూ ఆమె వద్ద నుంచి సుమారు రూ.3 లక్షల వరకు డబ్బులు డిమాండ్ చేశారు. అదే విధంగా డబ్బులు ఇవ్వకపోతే ఈ ఫోటోలను సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేస్తానని బెదిరించడంతో సదరు యువతి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. దీంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు విచారించగా జరిగిన విషయాన్ని సదరు యువతి తెలిపింది. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## భజనమందిర్ రామాలయంలో ధనుర్మాస పూజలు

పాల్వంచ, జనవరి 7 - ప్రభాతవార్త:



పాల్వంచ పట్టణంలోని శాస్త్రీరోడ్‌లో ఉన్న దశావతారముల శ్రీ సీతారామాలయంలో ధనుర్మాసంలోభాగంగా 22వ రోజు తెల్లవారు జామున నాలుగున్నర గంటలకు గోదా అమ్మవారు పుష్పమాల అలంకరించుకొని దర్పణంలో అనగా అద్దంలో చూసి మురిసిపోయేటువంటి సమయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. వేద పండితులు గోపాలకృష్ణమాచార్యులు, శ్రీనివాసాచార్యులు, ఆలయ సిబ్బంది కాశీ శివ, నరసమ్మ, తిరుప్పావై అమ్మవారి భక్తులు పెండ్యాల రోజాలక్ష్మీ, కళ్యాణి, ధనలక్ష్మీ, నిర్మల, స్రవంతి, సునీత, హారీక, శ్రీలక్ష్మీ, హారిక, అన్నపూర్ణ పాల్గొన్నారు.

## ప్రిన్సిపల్ సెక్రటరీని కలిసిన ఎమ్మెల్యే వనమా

కొత్తగూడెం, జనవరి 7 - ప్రభాతవార్త:



ప్రిన్సిపల్ సెక్రటరీ టూ చీఫ్ మినిస్టర్ ఆఫ్ తెలంగాణ నర్సింగరావును కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాన్ని అందించారు. నియోజకవర్గ అభివృద్ధి పనులపై చర్చించారు.

# న్యాయ సేవాధికార సంస్థతోనే సత్వర న్యాయం

## -జిల్లా సీనియర్ సివిల్‌జడ్జి భానుమతి




*ములకలపల్లి, జనవరి 7 ప్రభాతవార్త :*

న్యాయ సేవాధికార సంస్థ ద్వారానే సామాన్యులకు సత్వర న్యాయం జరుగుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీనియర్ సివిల్‌జడ్జి, సంస్థ కార్యదర్శి జి.భానుమతి అన్నారు. శనివారం ములకలపల్లిలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన న్యాయ అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో మారుమూల గ్రామాల్లో ప్రజలకు చట్టాల పట్ల కనీస అవగాహన కల్పిస్తూ ప్రభుత్వం నుంచి వారికి అందుతున్న కనీస మౌలిక సదుపాయాలు ఏ విధంగా ఉన్నాయో తెలుసుకుంటూ గ్రామాల్లో భూములకు సంబంధించి న్యాయపరమైన ఇబ్బందులు ఎదురైతే జిల్లా న్యాయసేవాధికార సంస్థకు దరఖాస్తు చేసుకోవడం ద్వారా సమస్య పరిష్కారమవుతుందన్నారు. రాజ్యాంగం న్యాయం పొందడమనేది పౌరునికి హక్కుగా కల్పించిందన్నారు. తల్లిదండ్రులను చూసుకోవాల్సిన బాధ్యత కుమారులపై ఉందని, కనీస పోషణ వారి బాధ్యతని గుర్తుచేశారు. వాహనదారుడు మద్యం సేవించి వాహనం నడిపితే ప్రమాదాలు చోటుచేసుకుంటాయని, ప్రతిఒక్కరూ అన్ని పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవడం కోసం లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ అవగాహన సదస్సులో జూనియర్ సివిల్‌జడ్జి కె.దీప, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అనుబ్రోలు రాంప్రసాదరావు, జిల్లా లీగల్ సర్వీసెస్ సభ్యులు తోట మల్లేశ్వరరావు, రాజమల్లు, రమణ, సాదిక్‌పాషా, ఎస్సై సురేష్, పోలీసు, కోర్టు సిబ్బంది, సర్పంచ్ బీబినేని భద్రం, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.




## వార్తా కథనాలు బాగున్నాయి

### - క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ వినీత్

*కొత్తగూడెం, జనవరి 7 - ప్రభాతవార్త:*



ప్రస్తుతం వార్తా దినపత్రికలో వస్తున్న కథనాలు బాగున్నాయిన జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు. శనివారం ఎస్పీ కార్యాలయంలో దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... వార్తా పత్రికలో వస్తున్న కథనాలు బాగున్నాయని, మంచి టీం వర్కుతో ముందుకు పోతున్నారని, ఎన్ని పత్రికలు వచ్చినా ప్రజల్లో వార్తా పత్రికకు ఉన్న ప్రాధాన్యతను ఎవరు అడ్డుకోలేరని అన్నారు. యాజమాన్యానికి, విలేఖరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్ బదావత్, చుంచుపల్లి రిపోర్టర్ డేవీడ్ జాన్సన్, టౌన్ రిపోర్టర్ రాము, సుజాతనగర్ రిపోర్టర్ శ్రీకాంత్, లక్ష్మీదేవిపల్లి రిపోర్టర్ క్రాంతి కుమార్, పాల్వంచ క్రైం రిపోర్టర్ కిషోర్, రూరల్ రిపోర్టర్ సంపత్, టౌన్ రిపోర్టర్ వాసు, ఎడ్యుకేషన్ రిపోర్టర్ శివకుమార్, లీగల్ రిపోర్టర్ రామకృష్ణలు పాల్గొన్నారు.

## ఎస్పీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జెడ్పీ చైర్మన్

*కొత్తగూడెం, జనవరి 7 - ప్రభాతవార్త:*



జిల్లా ఎస్పీ వినీత్‌కు జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువ కప్పి సత్కరించారు. మొక్కను అందజేశారు.

## ఆర్ఎస్ ప్రవీణ్‌ఖుమార్ ఫోన్ హ్యాకింగ్ చేయడం హేయమైన చర్య

*కొత్తగూడెం, జనవరి 7 - ప్రభాతవార్త:*



బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఫోన్ హ్యాకింగ్ చేయడం హేయమైన చర్య అని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. శనివారం పార్టీ శ్రేణులతో కలిసి అంబేద్కర్ విగ్రహం వద్ద కండ్లకు గంతలు కట్టుకొని చేతుల్లో ప్లకార్డులు పట్టుకొని నిరసన తెలిపారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలపై లిక్కర్ స్కాం గురించి, బీసీల వాటా తేల్చాలని పోరాటం చేస్తున్న ప్రవీణ్‌కుమార్‌పై కక్షగట్టి ఫోన్ హ్యాకింగ్‌కు పాల్పడుతున్నారని, కొన్ని రోజుల క్రితం ప్రవీణ్‌కుమార్ ఆఫీస్ ఫోన్ హ్యాక్ అయిందని, రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందా లేదా కేంద్ర ప్రభుత్వం చేస్తుందా అనే విషయంపై న్యాయ విచారణ జరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాయి, మాలోత్ వీరు నాయక్, రవికుమార్, బాపనపల్లి కల్యాణ్, ఆట శ్రీకాంత్, వంగా రవిశంకర్‌లు పాల్గొన్నారు.

## నిత్యం ప్రజల పక్షాన నిలుస్తుంది వార్త

### - హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు

*కొత్తగూడెం, జనవరి 7 - ప్రభాతవార్త:*



వార్తా ప్రవంతిలో సంచలన కథనాలు రాస్తూ నిత్యం ప్రజల పక్షాన నిలుస్తుంది వార్తా తెలుగు దినపత్రిక అని రాష్ట్ర వైద్య శాఖా సంచాలకులు డాక్టర్ గడల శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఆయన చేతుల మీదుగా వార్తా పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. మంచి మంచి కథనాలు రాస్తూ ప్రజలకు మరింత చేరువైందని అన్నారు. ఇలానే సంచలనాత్మక కథనాలు రాస్తూ ప్రజల్లో చెరగని ముద్ర వేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్ బదావత్, చుంచుపల్లి రిపోర్టర్ డేవీడ్ జాన్సన్, టౌన్ రిపోర్టర్ రాము, సుజాతనగర్ రిపోర్టర్ శ్రీకాంత్, లక్ష్మీదేవిపల్లి రిపోర్టర్ క్రాంతి కుమార్, పాల్వంచ క్రైం రిపోర్టర్ కిషోర్, రూరల్ రిపోర్టర్ సంపత్, టౌన్ రిపోర్టర్ వాసు, ఎడ్యుకేషన్ రిపోర్టర్ శివకుమార్, లీగల్ రిపోర్టర్ రామకృష్ణలు పాల్గొన్నారు.

## మరోసారి వెలుగు చూసిన భూ ఆక్రమణ

### - మరో రైతు పట్టా భూమిలో క్రీడాప్రాంగణం ఏర్పాటు

### - లబోదిబోమంటున్న బాధిత రైతులు

*ములకలపల్లి, జనవరి 7 ప్రభాతవార్త:*



రైతుల పట్టా భూమిలో స్థానిక పంచాయతీ అధికారులు మరోసారి భూ ఆక్రమణకు పాల్పడ్డారు. ఈ సంఘటన మండల పరిధిలోని రాచన్న గూడెం పంచాయతీ పరిధి లోని మోటుగూడెంలో శనివారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి బాధిత రైతులు తెలిపిన వివరాల ప్రకారం...మోటుగూడెంకు చెందిన రైతులు మిడియం వీరాస్వామి, భద్రయ్య, మిడియం వెంకటేష్‌లు స్వయాన అన్నదమ్ములు. అయితే వారికి చెందిన 2.30 ఎకరాల పట్టా భూమిలో కొంత భూమిని స్థానిక పంచాయతీ అధికారులు క్రీడా మైదానం కోసం రైతుకు తెలియకుండా, ఎలాంటి సమాచారం లేకుండానే ఏర్పాటు చేశారు. దీంతో ఈ విషయం తెలుసుకున్న బాధిత రైతులు తమ పట్టా భూమిలో ఏర్పాటు చేసిన క్రీడామైదానం వద్దకు వచ్చి స్థానిక పంచాయతీ అధికారుల తీరును విమర్శిస్తూ లబోదిబోమంటూ 'ప్రభాతవార్త' ఎదుట గోడు వెలిబుచ్చారు. పట్టా భూమిలో క్రీడా మైదానం ఎందుకు ఏర్పాటు చేస్తున్నారు...మాకు తెలియకుండా అని స్థానిక అధికారులను అడిగే ప్రయత్నం చేయగా రెండు రోజులు మాత్రమే ఇక్కడ క్రీడా మైదానం ఉంటుందని, ఆ తర్వాత తీసేస్తామని చెప్పడంతో అసలు మా భూమిలో మీరు ఎలా దీనిని ఏర్పాటు చేశారు...సమాచారం కూడా ఇవ్వకపోగా తమకు ఉన్న ఈ భూమిని కూడా ఆక్రమిస్తే ఎలా అంటూ మండిపడినట్లు తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి తమ పట్టా భూమిలో ఏర్పాటు చేసిన క్రీడామైదానాన్ని తొలగించాలని, మా భూమిని మాకు అప్పగించి న్యాయం చేయాలని కోరారు.

## నేడు జరిగే 6కే రన్‌ను విజయవంతం చేయండి

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 7 - ప్రభాతవార్త:*



సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలకు 60 ఏళ్ల పూర్తి అయిన సందర్భంగా ఆదివారం నిర్వహించే 6కే రన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. సింగరేణి కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్‌లోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్ ఆవరణలో శనివారం 6కే రన్‌కు సంబంధించిన టీషర్ట్స్‌ను ఆయన ఆవిష్కరించారు. పాఠశాల వజ్రోత్సవాల్లో భాగంగా ఈ రన్‌ను ఏర్పాటు చేశామని, అందరికీ ఆరోగ్యం అనే నినాదంతో ఈ రన్ జరుగుతుందని, ప్రతీ ఒక్కరూ పాల్గొనాలని కోరారు., ఆదివారం ఉదయం 7 గంటలకు కొత్తగూడెం సెంట్రల్ పార్కు వద్ద ఎస్పీ వినీత్, సింగరేణి డైరెక్టర్ బలరాం, జీఎం పర్సనల్ ఆనందరావులు పాల్గొని ప్రారంభిస్తారని, కొత్తగూడెం ప్రకాశం స్టేడియం వరకు ఈ రన్ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు సాయికృష్ణ, కవిత, మధుబాబు, డాక్టర్ మాలతి, డాక్టర్ రోజాకిరణ్, జోసెఫ్ రాజు, వైస్ ప్రిన్సిపాల్ జోషస్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జెడ్పీ చైర్మన్

*కొత్తగూడెం, జనవరి 7 - ప్రభాతవార్త:*



జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్‌కు జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువ కప్పి సత్కరించారు. మొక్కను అందజేశారు.

# ఈ 2000 నోటు రద్దు..మాకు వద్దు

**- అయోమయంలో**

**వ్యాపారులు,ప్రజలు**

*మణుగూరు రూరల్,జనవరి 07 ప్రభాతవార్త:*
2016,నవంబర్ 8న ప్రధాని మోధీ పెద్ద కరెన్సీ రద్దు.(పాత రూ.500,రూ1000 నోట్లను నిషేధిస్తూ నిర్ణయం తీసుకున్నారు.) ఆ తర్వాత రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్తగా రూ.2000 నోటును ప్రవేశ పెట్టింది. ఈ నోటు చలామణి క్రమంగా తగ్గిపోతోంది. ఈ నేపధ్యంలో జనవరి 1,2023 నుంచి కొత్త రూ.1000 నోటు వస్తుందని,రూ.2వేల నోట్లు బ్యాంకుల్లోకి వస్తాయని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. అయితే కొత్త రూ.1000నోట్లును జారీ చేసేందుకు,రూ.2000 నోట్లను ఉపసంహరించుకునేందుకు ప్రభుత్వం ఎలాంటి నోటిఫికేషన్ విడుదల చేయలేదని తెలుస్తోంది. ఇది ఇలా ఉంటే మణుగూరు మండల పరిధిలోని కొత్తమంది వ్యాపారులు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న అవాస్తవ ప్రచారం,అవగాహన లోపంతో రూ.2000రూపాయల నోట్లు రద్దు అయ్యాయని వద్దు అంటున్నట్లు సమాచారం. మణుగూరుకు పట్టణానికి చెందిన ఓ ప్రముఖ వ్యాపారి మణుగూరు రైల్వే స్టేషన్‌లో టిక్కట్ల కోసం వెళ్లి కౌంటర్‌లో రూ. 2000నోటు ఇస్తే,ఈ నోటు రద్దు..మాకు వద్దు అంటూ రైల్వే అధికారులు అనడంతో ఆ వ్యాపారి ఏమి చేయాలో తెలియని అయోమయంలో పడిపోయాడు. వెంటనే ప్రభాతవార్తకు సమాచారం అందించాడు... వెంటనే తేరుకున్న రైల్వే సిబ్బంది ఆ వ్యాపారి వద్ద నుంచి రెండు వేల నోటు తీసుకొని టిక్కట్లు ఇచ్చినట్లు తెలిసింది. రూ. 2000 నోటు ఎప్పటిలానే పని చేస్తుందని ఇటువంటి తప్పుదోవ పట్టించే సందేశాలను ఎవరితో పంచుకోవద్దని..సోషల్ మీడియాలోని ఏ గ్రూప్‌కి ఫార్వార్డ్ చేయవద్దని సంబంధిత అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.



# సింగరేణి విద్యాలయాలు ఉన్నత ప్రమాణాలకు నిలయాలు

**-ప్రతి విద్యార్థి క్రమ శిక్షణతో**

**చదువుకోవాలి**

**-జీఎం(ఎడ్యూకేషన్) అండ్ సెక్రటరీ**

**ఎస్.వెంకటేశ్వరరావు**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 7:*
సింగరేణి విద్యాలయాలు ఉన్నత ప్రమాణాలకు నిలయాలని జీఎం(ఎడ్యూకేషన్) అండ్ సెక్రటరీ ఎస్.వెంకటేశ్వరరావు అన్నారు. ఆయన శుక్రవారం రాత్రి మణుగూరు ఏరియా పీవీ కాలనీ సింగరేణి హైస్కూల్ 45వ వార్షికోత్సవ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. సింగరేణి సంస్థ యాజమాన్యం ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా విద్యార్థులకు సకల సౌకర్యాలతో ఉన్నతమైన విద్యతోపాటు వైజ్ఞానిక, సృజనాత్మకతను కూడా బోధిస్తుందన్నారు. సింగరేణి విద్యాలయాల్లో చదువుకునే విద్యార్థులు మంచి క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్ని అలరించాయి. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంచార్జి జీఎం జి.నాగేశ్వరరావు, డీజీఎం (పర్సనల్) ఎస్.రమేష్, హెచ్ఎం ఈజీఎస్ స్వరూపారాణి, ఆర్.కళ్యాణి, ఎన్ అనురాధ, ఎం.కృష్ణబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో విచ్చలవిడి మద్యం విక్రయాలపై సర్వత్రా గగ్గోలు

**ప్రజలు ఆందోళనలు, ప్రచార**

**మాధ్యమాల్లో వరుస కథనాలు**

**అయినా చలించని సంబందిత**

**శాఖాధికారులు**

*ములకలపల్లి జనవరి 7 ప్రభాతవార్త :*
విచ్చలవిడి మద్యం విక్రయాలపై మండల వ్యాప్తంగా మద్యం ప్రియులు గగ్గోలు పేడుతున్న వేళ, ఎక్సైజ్ అధికారుల్లో చలనం కరువైదంటూ విమర్శలు వినిపిస్తున్నాయి.రాష్ట్రవ్యాప్తంగా ఎంఆర్పీ ధరలకు మద్యం దొరుకుతుంటే ఒక్క ములకలపల్లి మండలంలో మాత్రం అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నరన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. లైసెన్స్ దుకాణదారులు, బెల్ట్ దుకాణాలు నడుపుకునే వారి నుండి షాపుకు పదివేల రూపాయలు డిపాజిట్ కట్టించుకుని వారికి ఎంఆర్పీ ధరకంటే ఇరవై రూపాయలు అధనంగా సరఫరా చేస్తుండగా,వారు మరో ఇరవై రూపాయలు కలుపుకుని విక్రయిస్తుండటంతో వినియోగదారుడికి క్వార్టర్‌పై నలభై రూపాయలు అధనం భారం పడుతుందన్న విషయం బహిరంగ రహస్యమే. బెల్టు దుకాణాలకు సరుకు ఇచ్చే విషయంలో కూడా లైసెన్స్ నిర్వహకులు పక్షపాతం వహిస్తూ, వారికి అనుకూలమైన వారికి సరుకు ఇస్తూ ,అనుకూలంగా లేనివారికి సరుకు ఇవ్వకుండా ఇబ్బందుకలకు గురిచేస్తున్నారంటూ ఇటీవల కొంతమంది చిరువ్యాపారులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.ఇటీవల కొంతమంది బెల్ట్ దుకాణదారులు లైసెన్స్ దుకాణం ఎదుట బైఠాయించి ఆందోళలు సైతం చేపట్టారు..మండలంలో జరుగుతున్న విచ్చలవిడి, అధిక ధరలకు మద్యం విక్రయాలపై గతకొంతకాలంగా ఇటు ప్రజలు ఆందోళనలు చేపడుతుండగా, ప్రచార మాధ్యమాలలో సైతం వరుస కథనాలు వెలువడుతున్నాయి. అయినప్పటికి సంభందిత శాఖా అధికారులు ఇటు కన్నెత్తి చూడకపోవడంపై సర్వత్రా అనుమానాలు రేకెత్తిస్తున్నాయి.లైసెన్స్ దుకాణదారులకు సంభందితశాఖ అధికారులు తొత్తులుగా మారారని,అందుకే ఇక్కడ ఇంతా జరుగుతున్నా కన్నెత్తిచూడటం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలంలో జరుగుతున్న విచ్చల విడి మద్యం విక్రయాలపై ఆశాఖ ఉన్నతాధికారలు దృష్టిసారించి ఎంఆర్పీ ధలకు మద్యం అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని మండల వాసులు కోరుకుంటున్నారు.




# అయ్యప్ప స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలి

**-ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 7:*




అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శనివారం మణుగూరు మండలం మణికంఠ నగర్ నందు అయ్యప్ప స్వాములు ఇరుముడి కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. అయ్యప్పస్వామి భక్తులు శబరిమల అయ్యప్ప దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకుని క్షేమంగా తిరిగి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీపీ కారం విజయకుమారి, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్యను పరామర్శించిన ప్రభుత్వ విప్ రేగా

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 7:*



మణుగూరు మండలం రామానుజవరం గ్రామంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యచారి సతీమణి అనసూర్య(58) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందడంతో విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు శనివారం మృతదేహం సందర్శించి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు ముత్యం బాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, రామిడి రాంరెడ్డి, భవాని శంకర్, కత్తి రాము, జాలె రామకృష్టారెడ్డి, కొండు మల్లారెడ్డి, సూదిరెడ్డి గోపాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వార్తా కథనాల్లో అదే వాడి

**- క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అనుదీప్**

*కొత్తగూడెం, జనవరి 7 - ప్రభాతవార్త:*
వార్తా దినపత్రికలో వస్తున్న కథనాలు బాగున్నాయని, ప్రజలకు వాస్తవాలను కళ్లకు కట్టినట్లుగా చూపిస్తుందని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. శనివారం వార్తా దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. వార్తా పేపర్ ప్రస్తానం ఇప్పటిది కాదని, మళ్లీ ప్రజల్లో పూర్వ వైభవం సంతరించుకుందని అన్నారు. యాజమాన్యానికి, విలేఖరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్ బదావత్, చుంచుపల్లి రిపోర్టర్ డేవీడ్ జాన్సన్, టౌన్ రిపోర్టర్ రాము, సుజాతనగర్ రిపోర్టర్ శ్రీకాంత్, లక్ష్మీదేవిపల్లి రిపోర్టర్ క్రాంతి కుమార్, పాల్వంచ క్రైం రిపోర్టర్ కిషోర్, రూరల్ రిపోర్టర్ సంపత్, టౌన్ రిపోర్టర్ వాసు, ఎడ్యుకేషన్ రిపోర్టర్ శివకుమార్, లీగల్ రిపోర్టర్ రామకృష్ణలు పాల్గొన్నారు.



# "రాజీ"నే రాజా మార్గం...

## ఫిబ్రవరి 11న జాతీయ లోక్ అదాలత్

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్‌రావు వెల్లడి



<u>ఖమ్మం, జనవరి 7, ప్రభాతవార్త :</u>

రాజీ ప్రయత్నాలు మొదట ఆ తర్వాత తీర్పులని, రాజీకి ప్రాధాన్యం ఇవ్వాలిన జిల్లా న్యాయమూర్తి డా॥ టి శ్రీనివాసరావు శనివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి 11న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ సన్నాహక చర్యల్లో భాగంగా జిల్లా న్యాయమూర్తి పోలీసు అధికారులు న్యాయమూర్తులు, ఆర్థిక సంస్థల ప్రతినిధులతో జిల్లా కోర్టులో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వివాద పడుతున్న ఇరుపక్షాల వారు గెలుపొందాలంటే లోక్ అదాలత్ ద్వారా రాజీ పడటం ఒక్కటే మార్గమని అన్నారు. వ్యక్తులు గాని, సంస్థలు గాని ఒకరినోకరు అర్థం చేసుకోకపోవడం వల్లనే వివాదాలు కోర్టుల వరకు వస్తున్నాయని, అటువంటి వివాదాలకు మొదట రాజీమార్గంలో పరిస్కరించే ప్రయత్నం చేపినప్పుడు మాత్రమే ఆ వివాదంలో ఇరుపక్షాల వారు గెలుపొందుతారని ఇది లోక్ అదాలత్ ద్వారా మాత్రమే సాధ్యమని న్యాయమూర్తి అన్నారు. రాజీమార్గం విలువైనదని అమూల్యమైనదని ఆయన అన్నారు. లోక్ అదాలత్ ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, దీనికోసం ఎటువంటి కోర్టు ఫీజు చెల్లించాల్సి న అవసరం లేదని, ఒకవేళ వివాదం లోక్ అదాలత్ ద్వారా రాజీ అయితే ఇంత క్రితం ఆ వివాదంలో పార్టీలు చెల్లించిన కోర్టు ఫీజు వారికి తిరిగి వాపసు చేయబడుతుందని ఆయన తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా జారీ అయ్యే తీర్పు అంతిమమైనదని అప్పీలు ఉండదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మానవ హక్కుల చట్టంలోని అన్ని అంశాలను చదివి వినిపించి వివరించారు. ప్రభుత్వ ఉద్యోగులందరూ ఖమ్మం జిల్లాలో మొదటి అదనపు జిల్లా కోర్టును మానవ హక్కుల కోర్టుగా హైకోర్టు గుర్తించిందని కానీ మానవ హక్కుల ఉల్లంఘనకు సంబంధించి కేసులేవి పెండింగులో లేవన్నారు. దీనికి కారణం ప్రజల్లో మానవహక్కుల చట్టంపై అవగాహన లేకపోవడమేనని ఆయన అన్నారు. ఈ సమావేశంలో న్యాయ సేవా సంస్థ కార్యదర్శి సీనియత్ సివిల్ జడ్జి మహమ్మద్ అబ్దుల్ జావేద్ పాషా మాట్లాడుతూ.... గత జాతీయ లోక్ అదాలత్‌లో ఖమ్మం జిల్లా రాష్ట్రంలో 4వ స్థానంలో నిలిచిందని , దీనిని సాధించటానికి కృషి చేసిన ప్రతి ఒక్కరిని అభినందించారు. అదే విధంగా ఈ లోక్ అదాలత్‌లో కూడా అందరూ కృషి చేసి ఎక్కువ కేసులను పరిష్కరించాలని ఆయన ఆకాంక్షించారు. కేసులను లోక్ అదాలత్ ద్వార పరిష్కరించడం ద్వారా కొన్ని గ్రామాలనైనా వివాద రహిత గ్రామాలుగా తయారు చేయాలన్నాదే న్యాయ సేవా సంస్థ లక్ష్యమని ఆయన తెలిపారు.

# నేడే హైదరాబాద్‌లో జర్నలిస్టుల రాష్ట్ర మహాసభలు

## తరలివెళ్ళనున్న 500మంది జర్నలిస్టులు

## సన్నాహక సమావేశంలో ఆకుతోట ఆదినారాయణ




<u>ఖమ్మం, జనవరి 7, ప్రభాతవార్త :</u>

హైదరాబాద్ పటాన్ చెరువులోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో నేటి ఆదివారం 8న జరిగే టీయుడబ్ల్యుజె (టీజెఎఫ్) రాష్ట్ర మహాసభలకు జర్నలిస్టులు భారీగా తరలిరావాలని టీయుడబ్ల్యుజె (టిజెఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆధినారయణ జర్నలిస్టులకు శనివారం పిలుపునిచ్చారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన జర్నలిస్టుల సన్మాహక సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. 8వ తేదీన జరిగే యూనియన్ రాష్ట్ర మహాసభలకు మాత్రమే జిల్లా నలుమూలల నుంచి పెద్దఎత్తున జర్నలిస్టు మిత్రులు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. 9,10వ తేదీలలో జరిగే ఆల్ ఇండియా జర్నలిస్టు యూనియన్ (ఐజేయు) ప్లీనరీ రాష్ట్ర నాయకత్వానికి ఉంటుందని తెలిపారు. ఖమ్మం జిల్లా నుంచి 500మంది జర్నలిస్టులు తరలివెళ్ళేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. హైదరాబద్‌కు వచ్చే జర్నలిస్టులకు ప్రత్యేక వాహనలను ఏర్పాటు చేయడం జరిగిందని, డీవిజన్ల వారీగా ఏర్పాటు చేసిన వాహనాల ద్వారా ఉదయం 10:30కు సకాలంలో సభకు హాజరు కావాలని సూచించారు. ఖమ్మం నగరానికి సంబందించిన జర్నలిస్టులకు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని ఉదయం 5:30గంటలకు బస్సులు బయలుదేరుతాయని ఆ సమయానికి జర్నలిస్టులు సకాలంలో చేరుకోవాలని కోరారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్‌బాబు, నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బాలబత్తుల రాఘవ, అమరవరపు కోటేశ్వరరావు, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్, అశోక్, కెమెరామ్యాన్ల అధ్యక్షులు నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు రామ్‌శెట్టి విజేత, టీఎస్ చక్రవార్తి, సహాయ కార్యదర్శి ఎస్‌కె జానీపాషా, కెరటం నాగయ్య, కెవి ప్రెస్‌క్లబ్ కోశాధికారి కొరకొప్పుల రాంబాబు, సహాయ కార్యదర్శి బిక్కి గోపి, పలువురు జిల్లా, నగర నాయకులు పాల్గొన్నారు.

# న్యాయ అవగాహన సదస్సు

<u>సారపాక ప్రభాతవార్త:</u>

బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామపంచాయతీ పరిధిలో గల చంద్రయ్య గుంపు నందు న్యాయ అవగాహ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ నీలిమ ముఖ్య అతిధిగా విచ్చేసారు. సభను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ న్యాయ అవగాహన కలిగి ఉండాలని, గిరిజన వాసులందరూ పోడు భూములపైన, అటవీ చట్టాలపైన అవగాహన కలిగి ఉండాలన్నారు. ఏపీపీ దుర్గాబాయి మాట్లాడుతూ.. గిరిజనులకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని, ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తారని, దొంగతనాలు లైంగిక హత్యలు జరిగితే పోలీస్ వారిని సంప్రదించవచ్చని గిరిజనులకు తెలియజేశారు. అదేవిధంగా న్యాయ




అవగాహన సదస్సులో సీనియర్ న్యాయవాది ముత్యాల కిషోర్ చట్టాలపైన అవగాహన కలిగించారు. నిప్పు పట్టుకుంటే కాలుతుంది అనేది ఎంత నిజమో, చట్టానికి వ్యతిరేకంగా ఏమైనా పనిచేస్తే చట్టం మనల్ని శిక్షిస్తుంది అని గిరిజనులకు అర్థమయ్యే రీతిలో తెలియజేశారు. న్యాయవాది తిరుమలరావు గిరిజనులను ఉద్దేశించి సుమారు 5, 6 చట్టాల గురించి అవగాహన కల్పించారు. దాట్ల సంధ్య, రమాదేవి, జగదీష్ అడ్వకేట్లు సభను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సంతోష్ కుమార్, గిరిజనులతో ఎంతో ఐకమత్యంగా ఉంటూ, వారి కస్టా, నస్టాలు, బాగోగులు అన్ని తెలుసుకుని వారికి ఎమ్మార్వో, ఎంపీడీవో ద్వారా కలెక్టర్‌కు తెలియజేసి రోడ్లు, కరెంటు ఏర్పాటు చేపిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ భగవాన్‌రెడ్డి, ఎంపీడీవో గిరిజన పెద్దలైన నరేందర్ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.




# జ్యూలరీస్ సెల్స్ అండ్ ఎగ్జిబీషన్ ప్రారంభం

## నగర మేయర్ పునుకొల్లు నీరజ

<u>ఖమ్మం కార్పొరేషన్, జనవరి 7, ప్రభాతవార్త :</u>




ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల హోటల్ గ్రాండ్ గాయత్రి నందు వేగ జ్యూలరీస్ సెల్స్ అండ్ ఎగ్జిబిషన్ ప్రారంబోత్సవానికి ముఖ్యఅతిథిగా నగర మేయర్ పునుకొల్లు నిరజ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ఎగ్జిబీషన్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మేనేజర్ సుభాష్ నీ ఎగ్జిబీషన్‌ను గత 2సంవత్సరాల నుండి ఖమ్మంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 7 నుండి 8వ తేది వరకు 2రోజులు మాత్రమే ఎగ్జిబీషన్ ఉంటుందని తెలిపారు. ఖమ్మం నగర ప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పార్వతిరెడ్డి పాల్గొన్నారు.

# నగర మేయర్ నీరజను ఘనంగా శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు

<u>ఖమ్మం కార్పొరేషన్, జనవరి 7, ప్రభాతవార్త :</u>



ఖమ్మం కార్పొరేషన్ నందు మేయర్ చాంబర్ నందు మెప్మా సిబ్బంది నూతన సంవత్సరం సందర్భంగా మేయర్ పునుకొల్లు నీజరను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదికారిణి డీఎంసీ సుజాత, టీఎంసి సుజాత, ఎడీఎఫ్‌సి వెంకటేశ్వర్లు, సీవోలు, సిబ్బంది పాల్గొన్నారు.

# లతీఫ్ సాహెబ్ ఆత్మకు శాంతి చేకూలని నివాళి : నగర మేయర్

<u>ఖమ్మం కార్పొరేషన్, జనవరి 17, ప్రభాతవార్త :</u>

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 14వ డివిజన్ గొల్లగూడెం నందు ఎస్‌కె లతీఫ్ సాహెబ్ (100సంవత్సరాలు) శనివారం ఉదయం స్వర్గస్తులైనారు. ఈ సందర్భంగా లతీఫ్ ఆత్మకు శాంతి చేకూరాని నగర మేయర్ పూనుకొల్లు నీరజ భగవంతున్ని ప్రార్థించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కూరాకుల వలరాజు, టీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, 50వ డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.






## బీజేపీ బూత్ కమిటీ సమ్మేళనం


మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 7:



పినపాక నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ పోలింగ్ బూత్ కమిటీ సభ్యుల సమ్మేళన కార్యక్రమాన్ని మణుగూరు పట్టణం స్నేహా గార్డెన్‌లో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని దూరవాణి ద్వారా జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా ప్రసంగిస్తూ బూత్ కమిటీలు ఇతర క్షేత్రస్థాయి కార్యకర్తలకు దిశానిర్ధేశం చేశారు. దీంతోపాటు సరళ్ యాప్‌ను ఆవిష్కరించారు. ఈ బూత్ కమిటీల సమ్మేళనాలను దూరవాణి తెరల ద్వారా నియోజకవర్గం బూత్ కమిటీ సభ్యులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు విస్తారక్ శ్రీనివాసచారి, పార్లమెంటు కన్వీనర్ ముసుగు శ్రీనివాసరెడ్డి, పున్న బిక్షపతి, సీతారాంనాయక్, లింగంపల్లి రమేష్‌లతోపాటు ఆయా మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## బొల్లోజు అనసూర్యకు ఘన నివాళి

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 7:



మణుగూరు మండలం రామానుజవరం గ్రామంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యచారి సతీమణి బొల్లోజు అనసూర్య(58) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం రాత్రి మృతి చెందింది. ఈ విషయం తెలిసిన వెంటనే శనివారం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి షాబీర్‌పాషలు అనసూయ మృతదేహం సందర్శించి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పినపాక నియోజకవర్గంలోని అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలతోపాటు ఆయా మండలాల సీపీఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఏఐటీయూసీ నాయకులు, మహిళా సమాఖ్య నాయకురాళ్లు మృతదేహం సందర్శించి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల సీపీఐ పార్టీ, ఏఐటీయూసీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మొండికుంటలో ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం

అశ్వాపురం,జనవరి 07,ప్రభాతవార్త.

మండలపరిధిలోని మొండికుంటలో శనివారం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ గుమ్మడి అరుణ,డాక్టర్ ఎం ఉమాదేవి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు.శిబిరంలో 152మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు.రోగులకు ఆయుర్వేద జీవనశైలి,ఔషధాల విశిష్టతను తెలియజేసే ఆయుష్ ఆరోగ్య కరదీపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సైదులు, పీహెచ్‌సీ సూపర్‌వైజర్ శకుంతల,ఏఎన్ఎం లలితకుమారి, ఫార్మాసిస్ట్ శ్రీనివాస్,రాధిక,ఆశా కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.




# మద్యం మత్తులో పాఠశాలలో ఉపాధ్యాయుడు హల్‌చల్

మణుగూరు రూరల్,జనవరి 07 ప్రభాతవార్త:



గురువులంటే విద్యార్థులకు ఎంతో గౌరవం..ఆ గౌరవానికి తగ్గట్లు గురువుల ప్రవర్తన ఉండేది. వారి మార్గదర్శకంలో విద్యార్థులు తమ భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకునేవారు. కానీ నేడు కొందరు గురువులు ఆ స్థాయిని తగ్గించేలా ప్రవర్తిస్తున్నారు. కొందరు మద్యం తాగి స్కూల్‌కు వస్తున్నారు. మరికొందరు క్రమ శిక్షణ నేర్పించమంటే శిక్షించడమని అర్థమనే భావనలో విద్యార్థులను చితక్కొడుతున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం చినరాయిగూడెం గిరిజన ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పించాల్సిన ఉపాధ్యాయుడు పూనెం నాగేశ్వరరావు శనివారం ఫుల్‌గా మద్యం సేవించి పాఠశాలలో హల్‌చల్ సృష్టించాడు. విషయం తెలుసుకున్న ప్రభాతవార్త చినరాయిగూడెం పాఠశాలకు చేరుకోగా...మద్యం మత్తులో ఉన్న ఉపాధ్యాయుడు పాఠశాలలో బీడి కాలుస్తూ నేను మద్యం తాగలేదు అంటూ పాఠశాల గదిలోకి వెళ్లిపోయాడు. అక్కడికి చేరుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు సదరు ఉపాధ్యాయుడు గత కొన్ని సంవత్సరాలుగా నిత్యం మద్యం సేవించి పాఠశాలకు వస్తున్నారని,విద్యార్థులను ఇష్టం వచ్చినట్లు బూతులు తిడుతున్నారన్నారు. తాగిన మత్తులో ఇటీవల ఓ విద్యార్థినిని గోడకేసి కొట్టడంతో తలకు గాయమైందన్నారు. డబ్బులు ఇంటి నుంచి తీసుకు రావాలని..చదవకపోతే చావండి అంటూ తమ చిన్నారులను ప్రతి రోజు వేధిస్తున్నారని.. స్కూల్‌కు పిల్లలను పంపించాలంటే భయంగా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. 50మంది విద్యార్థులు ఉండాల్సిన గిరిజన పాఠశాలలో ఈతగాడి చేష్టలకు భయపడి విద్యార్థుల తల్లిదండ్రులు మరో పాఠశాలలో విద్యార్థులను చేర్చే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే పాఠశాలలో విధులు నిర్వహించే మరోఉపాధ్యాయుడు సమ్మయ్య ప్రతి రోజు పాఠశాలకు రావడం హాజరు వేసి వెళ్లిపోతారన్నారు. సంబంధిత అధికారులకు, గ్రామ పెద్దలకు ఎన్ని సార్లు విన్నవించుకున్న పట్టించుకోవడం లేదని జిల్లా కలెక్టర్ స్పందించి ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

## సాయిబాబా విగ్రహ ప్రతిష్టకు గడలకు ఆహ్వానం

అశ్వాపురం,జనవరి 07,ప్రభాతవార్త.



ఈ నెల 26,27,28తేదీలలో అశ్వాపురంలో నిర్వహించే సాయిబాబా విగ్రహ ప్రతిష్టకు హాజరు కావాలని కోరుతూ శనివారం రాష్ట్ర పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావుకు ఆలయ కమిటిసభ్యులు ఆహ్వానపత్రికను అందజేశారు.విగ్రహ ప్రతిష్టకు హాజరవుతానని గడల తెలిపారు.ఈ సందర్భంగా గడలను ఆలయ కమిటిసభ్యులు ఘనంగా సన్మానించారు. గడలకు ఆహ్వానపత్రికను అందజేసిన వారిలో నంబూరి వెంకటేశ్వరరావు,నలగట్ల సత్యప్రకాష్, చిరునాగుల ఉపేందర్ వున్నారు.

## డాక్టరేట్ గ్రహీత పదిరావూరికి మంత్రి తన్నీరు ఘనసన్మానం

అశ్వాపురం,జనవరి 07,ప్రభాతవార్త.

థాయిలాండ్‌లో ఇటీవల అంతర్జాతీయ జ్యోతిష ఫెడరేషన్ ఆధ్వర్యంలో వాస్తు జ్యోతిషంలో డాక్టరేట్ పొందిన మొండికుంటకు చెందిన పదిరావూరి శ్రీనివాసాచారి ప్రతిభను గుర్తించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య,ఆర్థిక శాఖామంత్రి తన్నీరు హరీష్‌రావు తన పర్సనల్ సెక్రటరీ ద్వారా పదిరావూరిని పిలిపించి శనివారం హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి,వాస్తు జ్యోతిషంలో మరెన్నో మైలురాళ్ళు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేసినట్లు తెలిపారు.



# మండల వైద్యాధికారిని మర్యాదపూర్వకంగా కలసిన ఎంపీపీ

అశ్వాపురం,జనవరి 07,ప్రభాతవార్త.

మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన డాక్టర్ సంకీర్తనను శనివారం ఎంపీపీ ముత్తినేని సుజాత మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మొండికుంట ఎంపీటీసీ కమటం నరేష్,మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎస్‌కే ఖదీర్,ఎంహెచ్‌డి ఉమ్మడి ఖమ్మం జిల్లా



యువసేన అధ్యక్షుడు గొల్లపల్లి నరేష్‌కుమార్ పాల్గొన్నారు.

# రైతులు తెచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు రైతులు తీసుకు వచ్చిన ధాన్యాన్ని కొనుగోలును వేగవంతం చేయాలని టిపిజీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కారం పుల్లయ్య తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు యలమంచి వంశీకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని మారాయిగూడెం గ్రామంలో జీసీసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న రైతులకు మాట్లాడిన అనంతరం వారు మాట్లాడుతూ .. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు రైతులు ధాన్యం తీసుకువచ్చి నెల రోజులు కావస్తున్నా ఇంతవరకు సంబంధిత అధికారులు ధాన్యాన్ని కొనుగోలు చేయక ˆపోవడం బాధాకరమని తక్షణమే కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని లేనిపక్షంలో మండల ప్రధాన కేంద్రం వద్ద రాస్తారోకో చేస్తామని వారు హెచ్చరించారు. మండలంలోని కొత్తపల్లి, రాంచంద్రునిపేట, కోయనర్సా పురం, మారాయిగూడెం, లచ్చిగూడెం, నారాయణరావుపేట, తదితర గ్రామపంచాయతీలలో కొనుగోలు కేంద్రాల వద్ద ఆదివాసీ రైతులు నెలల తరబడి ఎదురుచూస్తున్న ఇంతవరకు కొనుగోలు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుందని అన్నారు. మారాయిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ టి.తిరుపతిరావు, సోందె అర్జున్, సున్నం వెంకటేశ్వర్లు, కారం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయులందరికీ ఓకే చట్టం ఉంటుంది

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** భారత దేశంలోని ప్రతి భారతీయుడికి ఒకే విధమైన చట్టం ఉంటుందని ఇల్లెందు న్యాయస్థాణం న్యాయమూర్తి జె.ముఖేశ్ అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ రామలింగేశ్వర్‌రావు అధ్యక్షతన న్యాయచైతన్య సదస్సు ఏర్పాటైంది. ఎన్‌ఎస్‌ఎస్, మండల న్యాయ సేవ అధికార సంస్థ ఇల్లెందు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదస్సులో విద్యార్థులను ఉద్దేశించి న్యాయమూర్తి జె.ముఖేశ్ మాట్లాడుతూ ప్రతి భారతీయుడికి న్యాయ చట్టాలపై అవగాహన కలిగిఉండాలన్నారు. భారత దేశంలో ఉన్న ప్రతి ఒక్కరికి న్యాయం సమానంగా ఉంటుందని వ్యక్తిని, వ్యవస్థను బట్టి




న్యాయం మారదన్నారు. కళాశాలలోని సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులను ర్యాగింగ్ చేస్తే చట్టాలు కఠినంగా ఉంటాయన్నారు. ర్యాగింగ్ పేరుతో విద్యార్థిని అక్రమ నిర్భందానికి గురిచేసి గాయపరిచినట్టుయితే నేరస్థునికి రెండేళ్ల వరకకు జైలు శిక్ష, ఐదు వేల రూపాయలవరకు జరిమానా విధించడం జరుగుతుందని అంతే కాకుండా ఉద్యోగావకాశాన్ని సైతం కోల్పోతారని పేర్కొన్నారు. అదే విధంగా విద్యార్థులకు వెహికిల్ చట్టం, రోడ్డు నిబంధనలు, వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకునేందుకు లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని ముందుకు సాగాలని ఫలితంగా తల్లిదండ్రుల ఆశయాలను సైతం నెరవేర్చాలన్నారు. ఈ సదస్సులో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తోర్తి జాన్, విలియమ్ ప్రసాద్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి.మహేశ్వర్‌రావు, నాయవాదులు వి.నగాశ్వర్‌రావు, ఎస్.కె రబ్బాని, ఉమామహేశ్వర్‌రవు, అనిల్, కార్తీక్, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.




## ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపిన దిండిగాల

**ఇల్లెందు, ప్రభాతవార్త :**



జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్ శనివారం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జీని మర్యాధపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శాలువా కప్పి పూలబొకెను అందించారు. దిండిగాల వెంట బీఆర్‌ఎస్ నాయకులు ఎడ్ల శ్రీనివాస్, ఎంటెక్ మహేందర్‌లు ఉన్నారు.

# సిపిఐ నియోజకవర్గ కన్వీనర్‌గా కె.సారయ్య



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** సిపిఐ ఇల్లెందు నియోజకవర్గ కన్వీనర్‌గా కె.సారయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు శుక్రవారం జరిగిన సమావేశంలో మొత్తం 45 మందితో రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కన్వీనింగ్ కమిటీనీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కన్వీనర్ కె.సారయ్య మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ఇల్లెందు నియోజకర్గంలో సిపిఐ పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. అంతే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా 45 నియోజకవర్గాల్లో పోటీ చేయనుందని కలసివచ్చే వారితో ముందుకు సాగుతామని ముఖ్యంగా కేంద్రంలో భాజపా ప్రభుత్వాన్ని కూల్చడమే లక్ష్యంగా ముందుకుసాగుతామన్నారు. ఇప్పటికే పన్నుల భారంతో నిరుపేద, మధ్యతరగతి ప్రజలు ఎన్నోకష్టాలను అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో నరేంద్రమోడీ మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ దేశ సమైఖ్యతను దెబ్బతీస్తున్నాడని ఆరోపించారు. ఇల్లెందు నియోజకర్గంలో సిపిఐ బలోపేతానికి కార్యకర్తలు,నాయకులు కృషి చేయాలని రానున్న ఎన్నికల్లో సిపిఐ వి జ యి ం ం ఖాయమన్నారు. ఈ క వి ం ట లో సారయ్యతోపాటు దేవరకొండ శంకర్, బందం నీగయ్య, గుగులోత్ రాంచరదర్, సారిక శ్రీనివాస్, జంపాల వెంకన్న, పుచ్చకాయల వెంకటేశ్వర్లు, ఏపూరి లతాదేవి, ఉడుత ఐలయ్య, యండి నజీర్ అహ్మద్, గుగులోత్ కృష్ణ, శంశుద్దీన్, కమటం చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## స్నేహ పూర్వక క్రీడలు ఆరోగ్యానికి మంచిది




**టేకులపల్లి, ప్రభాతవార్త:** యువతకు స్నేహపూర్వక క్రీడలు ఆరోగ్యకరం అని రైతు సమన్వయ సమితి అద్యక్షుడు బేతంపూడి సొసైటి డైరెక్టర్ లక్కినేని శ్యాం,ముత్యాలంపాడు సర్పంచ్ మాలోత్ సురేందర్‌నాయక్‌లు అన్నారు. టేకులపల్లి మండల కేంద్రంలోని జరిగిన లీగ్ టీపీఎల్ హరిప్రియా కప్ సీసన్ 2 క్రికెట్ టోర్నమెంట్ రెండవ రోజు ఆటల ఆనంతరం క్రిడల్లో ప్రతిభ కనబర్చిన క్రిడాకారులకు మ్యాన్ ఆఫ్‌ద మ్యాచ్‌లు శనివారం అందజేశారు. కార్యక్రమాలని టీపీఎల్ హరిప్రియ కప్ మెనేజ్ మెంట్ జాటోత్ నరేశ్ నేతృత్వంలో నిర్వహించగా టేకులపల్లి 1వ వార్డు సభ్యులు నోముల భానుచందర్, బానోత్ రవికుమార్, మేనేజ్మెంట్ ప్రవీణ్, సందీప్, హేమంత్, అనిల్, ఆర్మీ సంతోష్, లడ్డు, బోడ రమేష్, విజయ్, రామ్‌కుమార్ తదితరుల పాల్గొన్నారు.

## సిపిఎం ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** ఇల్లెందులో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శరత్ మాక్స్ విజన్ వారిచే ఉచిత కంటి పరీక్షలను, షుగర్, బీపీ పరీక్షలను నిర్వహించారు. శనివారం ఈ ఉచిత కంటి పరీక్ష శిభిరాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపుకనకయ్య, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెల ఈ ఉచిత కంటి, బీపి, షుగర్ పరీక్షలు మొదటి శుక్రవారం నిర్వహిస్తామన్నారు. శరత్ మాక్స్ విజన్ వారిచే ఈ ఉచిత పరీక్షలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి పార్టీ మండల అధ్యక్షులు అబ్దుల్ నభి, జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, వజ్జ సరేశ్, తాళ్లూరి కృష్ణ, మన్యం మోహన్‌రావు, వెంకటేశ్వర్లు, సుత్తాన, కుకట్ల శంకర్, అబ్బాస్, బోస్, తాళ్లూరి మద్మ, కామ నాగరాజు, లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

## వైరాలో బిజెపి బూత్ కమిటీల సమ్మేళనం

**వైరా, జనవరి07,ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ శనివారం వైరాలో కేంద్ర ఇంచార్జిలు, బూత్ అధ్యక్షులు, కమిటీ సభ్యుల సమ్మేళనం నిర్వహించింది. మాజీ మంత్రి రవీంద్రనాయక్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ కెసిఆర్ అబద్దాల పరిపాలనకు మసిపూసి మారేడు కాయ చేసే పద్దతికి కుటుంబ పాలనకు స్వస్తి పలకాలని, రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీ అధికారాన్ని చేపట్టడం తథ్యమన్నారు.ప్రతి కార్యకర్త కూడా పార్టీ అభివృద్ధి కోసం బూత్‌స్థాయి నుండి పటిష్టంగా ఉండాలని, నరేంద్రమోడీ పరిపాలన విధానాన్ని ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరి కోటేశ్వరరావు, శ్యామ్‌సుందర్‌నాయక్, చిలుకూరి రమేష్, రాష్ట్ర గిరిజన మోర్చా ఐటి సెల్ కన్వీనర్ బిపి.నాయక్, రాష్ట్ర నాయకులు కొవ్వూరి నాగేశ్వరరావు, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు దొడ్డా అరుణ, వెంకటక్రిష్ణ, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## సాయిని పరామర్శించిన మదన్‌లాల్



**వైరా, జనవరి07,ప్రభాతవార్త:** వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో పెరాలసిస్‌తో బాధపడుతున్న కొనకాల సాయిని శనివారం వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ పరామర్శించారు. ఈ సందర్భంగా సాయి ఆరోగ్యపరిస్థితిని మదన్‌లాల్ అడిగి తెలుసుకున్నారు. మదన్‌లాల్ వెంట మెదరమెట్ల శ్రీనివాసరావు, మాదినేని దుర్గాప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, అమ్మిక నర్సింహారావు, అమ్మిక ఉపేందర్, నల్లమోతు లక్ష్మీనారాయణ, మడుపల్లి క్రిష్ణ, నల్లగొడ నాని, వల్లెపు రాము, తోటకూర వీరబాబు, సాదం సాయి, కొమ్ము సైదులు తదితరులు ఉన్నారు.

## తేనేటి విందులో పాల్గొన్న మంత్రి అజయ్‌కుమార్



**వైరా, జనవరి07,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖామంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ శనివారం లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు ఖమ్మం పార్లమెంటు సభ్యులు నామా నాగేశ్వరరావు, వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్‌తో కలిసి వైరాలోని మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి ముళ్ళపాటి సీతారాములు నివాసం నందు జరిగిన తేనేటి విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అజయ్‌కుమార్‌కు మున్సిపాల్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, ముళ్ళపాటి రంగా కుటుంబ సభ్యులతో కలిసి స్వాగతం పలికారు. ఈ తేనేటి విందులో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో చిన్న పిల్లలకు అన్నప్రాసన్న

**టేకులపల్లి, ప్రభాతవార్త:**



గోల్యాతండా పంచాయతీలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో ఆరు నెలలు పూర్తి చేసుకున్న చిన్న పిల్లకు అన్న ప్రాసన్న పంచాయతీ సర్పంచ్ బోడ నిరోషా మంగీలాల్ శనివారం చేశారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడారు. మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న విద్యార్థిని,విద్యార్థులకు అంగన్వాడీ స్కూల్‌కు పంపించడం వల్ల పిల్లలు పెరుగుదలతో పాటు ప్రైమరీ విద్య ననేర్పిస్తూ పిల్లలు ఆరోగ్యంగా పెరగడం కోసం ప్రభుత్వ పరంగా పౌష్టిక ఆహారం గుడ్లు పప్పులు పాలు మరియు, మధ్యాహ్నాం పౌష్టిక భోజనం పెట్టడం వల్ల పిల్లలు శరీరకంగా దృఢంగా ఎదుగుతూ పిల్లలకు మంచి నాలెడ్జ్ వస్తుందని అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఆర్.ఇందిర, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్ధుల సామార్ధ్యం పరిశీలన

**టేకులపల్లి,ప్రభాతవార్త:**



మండలంలోని ప్రభుత్వ ఉన్న పాఠశాలలో శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ అదేశాను సారం ఇ ఎల్ టి ఎ కన్వీనర్ మాలోత్ బాలునాయక్, జానకిలు విద్యార్థుల సామార్థ్యంను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్టోరి, టెల్లింగ్, విజర్డ్ రాతంశాల పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో హైస్కూల్ హెచ్‌ఎం భద్రు, ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ ఆసోసియేషన్ మండల కన్వీనర్ , కోకన్వీనర్ , ఆంగ్ల ఉపాధ్యాయులు రవీందర్, సురేష్, పాపారావు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్నభోజన ధరల పెంపు.!!



## జిల్లా వ్యాప్తంగా 2225 మంది కార్మికులకు లబ్ది

**అశ్వారావుపేట టౌన్, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయ సహకారాలతో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న పథకాలలో ఒకటైన మధ్యాహ్నభోజన పథకానికి సంబంధించిన బిల్లులను పెంచుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శనివారం ప్రత్యేక జీవోను విడుదల చేసింది. పెరుగుతున్న నిత్యావసర ధరలను పరిగణలోకి తీసుకొని వాటితో పాటు మధ్యాహ్నభోజన కార్మికుల సమస్యలపై పోరాడుతున్న ప్రజా సంఘాల విజ్ఞప్తి మేరకు మరియు కేంద్ర ప్రభుత్వాల ఆదేశానుసారం ఈ ధరల పెంపుదలను నిర్ణయించింది. మధ్యాహ్నభోజన ధరలను పెంచుతామని ప్రభుత్వం కొన్ని నెలల ముందు ప్రకటన చేసినప్పటికి వాటి ఆదేశాల రూపంలో ఎదురు చూస్తున్న మధ్యాహ్నభోజన కార్మికులకు తీపి కబురు అందింది. ఈ నూతన ధరల పెంపుదల ప్రకారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మధ్యాహ్న భోజన కార్యక్రమం నిర్వహిస్తున్న 1344 పాఠశాలల్లో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత స్థాయిలో 71,745 మంది విద్యార్థులకు లబ్ది చేకూరనుంది. గత కొంత కాలంగా పైన పేర్కొన్న పాఠశాలల్లో జిల్లా వ్యాప్తంగా 2225 మంది మధ్యాహ్నభోజన కార్మికులు అనేక కష్టాలు ఎదుర్కొంటూ మధ్యాహ్నభోజనాన్ని నిర్వహిస్తూ వస్తున్నారు. ప్రభుత్వం ఈ పెరిగిన ధరల జీవోను ఇప్పుడు విడుదల చేయడంపై వారంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మధ్యాహ్న భోజన కార్యక్రమ పథకం ద్వారా ప్రాథమిక స్థాయిలో గతంలో రూ. 4.97పైసలు ఉండగా అది ఇప్పుడు రూ. 5.45పైసలు గాను ప్రాథమికోన్నత స్థాయిలో రూ. 7.45పైసలు ఉన్న ధరను రూ. 8.17పైసలు గాను వీటితో పాటు 9,10 తరగతులకు గాను ఒక్కో విద్యార్థికి రూ. 10.63పైసలుగా నిర్ధారిస్తూ జీవో ఆర్‌టి నెంబర్2 తేదీ 7.1.2023 ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ జీవోను విడుదల చేసింది. ఈ పెంపుదల చేసిన ధరలు 2020 సెప్టెంబర్ 1 నుండి అమల్లోకి వస్తాయని పేర్కొంది. గత కొన్నాళ్ళుగా పెరిగిన ధరల కోసం ఎదురు చూస్తున్న మధ్యాహ్నభోజన కార్మికులకు ఈ జీవో విడుదల కొంత ఊరటను కలిగించిందని చెప్పక తప్పదు.

**వేతనాల పెంపుదల హామీ ఏమైనట్లు.?**

ఏళ్ళ తరబడి అతి తక్కువ బిల్లుల రేట్లతోనూ అదే విధంగా తక్కువ గౌరవ వేతనంతోనూ పాఠశాలలోని విద్యార్థులందరికి భోజనాలు వండి పెడుతున్న కార్మికులకు ఈ ధరల పెరుగుదల కొంత ఊరటను కలిగించినప్పటికి ప్రభుత్వం హామీ ఇచ్చినట్లు గౌరవ వేతనాన్ని కూడా రూ. 1000 నుండి రూ. 3వేలకు పెంపుదల చేస్తూ జీవోను విడుదల చేస్తే తామంతా సంతోషిస్తామని మధ్యాహ్నభోజన కార్మికులు వాపోతున్నారు.

పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెరిగిన గౌరవ వేతనం గత రెండేళ్ళ కాలం నుండి ఇస్తున్నారని కాని తెలంగాణలో గౌరవ వేతనం పెంపుదల చేస్తూ హామీ ఇచ్చి సుమారు సంవత్సరం కావస్తున్నా ఇప్పటి వరకూ ఎలాంటి ఆదేశాలు జారీ చేయక పోవడంపై హామీ ఇచ్చిన ప్రభుత్వంపై వాటిని పట్టించుకోని అధికారులపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# బిజెపి ప్రభుత్వ ఏర్పాటు దిశగా కసరత్తులు





**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:** రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా బిజెపి పార్టీ కసరత్తులు చేస్తుందని ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు అమర్ సింగ్ పవార్ పేర్కొన్నారు. శనివారం బిజెపి జాతీయ నాయకత్వం ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో నిర్వహించిన పోలింగ్ బూత్ కమిటీ సభ్యుల సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా స్థానిక లహరీ గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో అమర్ సింగ్ పవార్ పాల్గొన్నారు. ఈ క్రమంలో బూత్ స్థాయిలో పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై కార్యకర్తలకు ఆయన దిశా నిర్దేశం చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికలను కేంద్ర నాయకత్వం సీరియస్‌గా పరిగణిస్తుందని ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తుందని కార్యకర్తల్లో ఉత్తేజం నింపారు. బిఆర్‌ఎస్ పార్టీపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను అనుకూలంగా మార్చుకునే ప్రయత్నం చేయాలని పిలుపునిచ్చారు. పెద్దస్థాయి నాయకులు ఎంతమంది వచ్చినా గ్రామస్థాయిలో పార్టీ పటిష్టంగా ఉంటేనే గెలుపు సాధ్యం అవుతుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి పార్టీ తప్పనిసరిగా అధికారంలోకి వస్తుందని, పార్టీని నమ్ముకున్న కార్యకర్తలందరికి తప్పకుండా న్యాయం జరుగుతుందని అన్నారు. పార్టీలోకి కొత్త వాళ్ళు ఎవరొచ్చినా పాత కార్యకర్తలకు ప్రాధాన్యత ఎప్పుడూ ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో దొంగల సత్యనారాయణ, నియోజకవర్గ ఇంచార్జి భూక్యా ప్రసాద్, అయిదు మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, శక్తి కేంద్రాల ఇంచార్జిలు, బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో కాషాయం కలకలం: నంబూరి



**కల్లూరు, జనవరి 7, ప్రభాతవార్త** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాషాయం జెండా ఎగరటం ఖాయం అని ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు అన్నారు. తెలంగాణలో బిజేపిని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా 119 నియోజకవర్గాలలో బూత్ స్థాయి కమిటీల సమావేశంలో భాగంగా బిజేపి జాతీయ అధ్యక్షులు జేపి నడ్డా వర్చువల్ మీటింగ్ ప్రారంభించారు. సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో ఐదు మండలాల్లో 289 పోలింగ్ బూత్ అధ్యక్ష, కమిటిల సమావేశంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం కల్లూరు పట్టణంలో శనివారం నిర్వహించారు. ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఉమ్మడి ఖమ్మం జిలాలన వ్యాప్తంగా మార్పులు జరగనున్నాయని, బిజేపి వైపు ఇతర పార్టీల నాయకులు చూస్తున్నారని, పార్టీలో చేరటానికి ముఖ్య నాయకులు సిద్దంగా ఉన్నారని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాషాయ జెండా ఎగరవేయడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ కన్వీనర్ భాస్కర్ వీర్రాజు, నియోజకవర్గ ఇంఛార్జి కనగాల వెంకట్రామయ్య, రాష్ట్ర కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి ఉడతనేని అప్పారావు, జిల్లా కార్యదర్శులు నాయుడు రాఘవరావు, సుదర్శన్ మిశ్రా, సత్తుపల్లి మండల అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్, ఆచంట నాగస్వామి తదితరులు పాల్గొన్నారు.

### కోడిపందాలకు, పేకాట రాయుళ్ళకు అవకాశం ఇవ్వొద్దు

**కల్లూరు, జనవరి 7, ప్రభాతవార్త** సంక్రాంతి పండుగ సందర్భంగా ఎవరైనా కోడిపందాలు గానీ, పేకాట ఆడినట్లుగా ఉంటే వెంటనే సమాచారం అందించాలని సత్తుపల్లి రూరల్ సీఐ హనోక్ తెలిపారు. శనివారం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ కోడిపందాలు, పేకాట ఆడుటకు ఎవరైనా స్థలం ఇస్తారో అట్టివారిపైన కూడా వివిధ సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఒక వేళ ఎవరైతే కోడిపందాలు, పేకాట ఆడేవారు దొరుకుతారో అట్టివారిపై కూడా కేసులు నమోదు చేయడమే కాకుండా రౌడీ షీట్ కూడా ఓపెన్ చేస్తామని ఆయన తెలిపారు.

**లైసెన్సులు లేకుండా వాహనాలు నడపొద్దు:** చిన్న పిల్లలకు, పెద్దవారికి అయినా లైసెన్స్ లేకుండా వాహనం నడిపినట్లయితే అట్టి వారిపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇచ్చినట్లైతే అట్టి పిల్లలు తల్లిదండ్రుల మీద కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

**మద్యం మత్తులో వాహనం నడపరాదు:** వాహనాలు నడిపేవారు మద్యం మత్తులో ఉండి నడిపిన అటువంటి వారి వలన తోటి వాహనదారులకు చాలా ఇబ్బందులు ఎదురవుతాయని, దాని వలన ప్రమాదాలకు గురి కావాల్సి వస్తుందని, అలా మద్యం మత్తులో ఉండి వాహనం నడిపిన వారిపై కూడా కేసులు నమోదు చేస్తామని హనోక్ తెలిపారు.




## కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ



**అశ్వారావుపేట రూరల్, జనవరి 7 ప్రభాతవార్త:** కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం ద్వారా మండలంలోని పలువురు లబ్దిదారులకు మంజూరి కాబడిన చెక్కులను శనివారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి మొత్తం ఏడుగురు లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ నిరుపేద కుటుంబంలో యువతి వివాహ సమయంలో ప్రభుత్వం తరపున ఆసరాగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ పథకాన్ని రూపొందించి అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిటి సుచిత్ర, ఇతర సిబ్బంది ఉన్నారు.

## రైతు ఋణమాఫీ చేయాలి



**తల్లాడ, జనవరి 7, ప్రభాతవార్త** తెలంగాణ రైతు సంఘం తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో లక్ష రూపాయల ఋణమాఫీ చేయాలని, తామర పురుగుతో నష్టపోయిన మిరప రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరుతూ శనివారం స్థానిక తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం అధ్యక్షులు మాదినేని రమేష్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుంచి తామర పురుగుతో మిరప రైతులు ధరలు ఆశాజనకంగా ఉండటం వలన మండలంలో సుమారు నాలుగు వేల ఎకరాల్లో మిర్చి సాగు చేశారని ఎకరానికి సూరు రెండు లక్షల వరకు నష్టపోయారని పెరిగిన సాగు ఖర్చులు అదనపు భారంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తాతా భాస్కర్‌రావు, జిల్లా కమిటీ సభ్యులు శీలం సత్యనారాయణరెడ్డి, శీలం ఫకీరమ్మ, సంఘ మండల నాయకులు నల్లమోతు మోహన్‌రావు, అయినాల రామలింగేశ్వరరావు, షేక్ మస్తాన్, చల్లా నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే సండ్ర

**కల్లూరు, జనవరి 7, ప్రభాతవార్త** సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య శనివారం కల్లూరు మండలంలో జరిగిన పలు శుభకార్యక్రమాల్లో పాల్గొని చిరంజీవులను ఆశీర్వదించారు. కల్లూరు మేజర్ గ్రామపంచాయితీ పరిధిలోని పుల్లయ్య బంజర్ రోడ్డులోగల పెరిక నాగరాజు, సుజాత దంపతుల కుమార్తెలు, కుమారుడి పంచెల వేడుకలో పాల్గొన్నారు. చిరంజీవులను ఆశీర్వదించి చిరుకానుకలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, రైతు సమన్వయ సమితి ప్రతినిధులు డాక్టర్ లక్కినేని రఘు, పసుమర్తి చందర్‌రావు, బీఆర్‌ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్, నాయకులు రాచమళ్ళ నాగేశ్వరరావు, వార్డు సభ్యులు ఉబ్బన వెంకటరత్నం, దార్ల నరసింహారావు, న్యాయవాది పప్పుల రత్నాకర్, వార్డు సభ్యులు గుండ్ల వెంకటేశ్వరరావు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి స్వరూప రమేష్, బొల్లం వెంకటేశ్వర్లు, పెరిక బసవయ్య, బొడ్డు కృష్ణ, పెరిక శ్రీనివాసరావు, గుండ్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**-మిర్చితోటలను పరిశీలించిన కాంగ్రెస్ నేత రామ్మూర్తి నాయక్ -రూ. 2లక్షల ఇన్‌పుట్ సబ్సీడి అందివ్వాలి**



*కారేపల్లి, (ప్రభాతవార్త), జనవరి 7*

మిర్చి సాగు చేసిన రైతులు నకిలీ విత్తనాలు,నల్లితొలుచు పురుగుతో భారీగా నష్టపోయారని రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు రూ. 2లక్షల ఇన్‌పుట్ సబ్ ్సిడి ఇచ్చి ఆదుకోవాలని వైరా నియోజకవర్గ ఇంచార్జి,రాష్ట్ర పిసిసి సభ్యులు బానోతు రామ్మూర్తి నాయక్ అన్నారు. సింగరేణి మండల పరిధిలోని పలు ప్రాంతాలలో శనివారం మిర్చితోటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వ్యవసాయ సీజన్‌లో రైతులకు పంట నష్టాలే అధికం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేసారు గత రెండు సంవత్సరాలుగా మిర్చి తోటలకు డిసెంబర్ నెలలో నల్లి ప్రభావంతో వందలాది ఎకరాలు మాడిపోయి రైతులకు లక్షల రూపాయలల్లో నష్టం వాటిల్లిందన్నారు. ఒకవైపు నకిలీ విత్తనాలు, మరోక నకిలీ పురుగుమందులతో పాటు రైతులు ఇబ్బందులు పడుతున్నా అధికారులు పటి ంచుకోకపోవడం విచారకరమన్నారు ఇప్పటికీ అనేక గ్రామాల్లో రైతులు సాగుచేసిన మిర్చి తోటలను తొలగించి ఇతర పంటలను సాగుచేస్తున్నారన్నారు. రైతుల సమస్యలపై కాంగ్రెస్‌పార్టీ జిల్లా కేంద్రాల్లో తమ నిరసనలను తెలుపుతుందన్నారు ఈ కార్యక్రమంలో టిపిసిసి మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, పోలంపల్లి మాజీ సర్పంచ్ దారావత్ భద్రునాయక్, మాజీ ఎంపిటిసి గడ్డం వెంకటేశ్వర్లు, మండల ఎస్‌టి సెల్ అధ్యక్షులు గోపాల్‌నాయక్, రాములు, పోలగాని శ్రీను, తారాచంద్, ఓం ప్రకాష్, నరసింహరావు, గుండ్ల జగన్నాధం, భూక్యా బాలు, రవి, హుస్సేన్,

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**-ఉపాధిపై దృష్టి సారించాలి : ఎస్ఐ**



*కారేపల్లి, (ప్రభాతవార్త), జనవరి 7*

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండటంతో పాటు ఉపాధి అవకాశాలపై దృష్టి సారించాలని కారేపల్లి ఎస్ఐ పి రామారావు అన్నారు. ఉసిరికాయలపల్లి గ్రామంలో పోలీ సు జానజాగృతి కళాబృందం ఆద్వర ్యంలో శనివారం అవగాహన సభ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఉజ్వలమైన భవిష్యత్‌వైపు ఆలోచించాలని, మత్తు పదార్థాలకు బానిస అయి తమ ఆరోగ్యాలను పాడుచేసుకోవద్దన్నారు. నేడు అనేక రంగాల్లో ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని, సన్మార్గంలో ఉండే విధంగా తమ నడవడిని తీర్చిదిద్దుకోవాలని కోరారు చెడు వ్యసనాలకు గురై తమ తల్లిదండ్రులను సమాజాన్ని గౌరవించే క్రమంలో యువత పయనం సాగించాలన్నారు. కళాబృందం సభ్యులు డ్రగ్స్, హెల్మెట్, డ్రంక్ అండ్ డ్రైవ్, మూఢ నమ్మకాలు, సైబర నేరాలు, సిసి కెమెరాలు తదితర అంశాలపై కళారూపాలతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమ ంలో సర్పంచ బానోతు బన్సీలాల్, పోలీసు సిబ్బం ది, శంకర్, కళాబృంద సభ్యులు వెంకట్, రవీంద్ర బాబు, యోహాన్, సిసింద్రీ, పాషా,ఉమా దేవి, స్వప్న, లక్ష్మణ్, ఉపేందర్, రాజకుమార్ పాల్గొన్నారు.

## తులస్యాతండాలో డ్రైనేజి పనులు ప్రారంభం



*కారేపల్లి, (ప్రభాతవార్త), జనవరి 7*

సింగరేణి మండలం అప్పాయిగూడెం పంచాయతీ పరిధిలోగల తులస్యాతండా వద్ద శనివారం డ్రైనేజీ పనులను అప్పాయిగూడెం సర్పంచ్ అజ్మీర అరుణ, సింగరేని-2 ఎంపిటిసి జడల వసంతలు ప్రారంభించారు. ఎంపిపి నిధుల సహకారంతో రెండున్నర లక్షల వ్యయంతో 120 మీటర్ల డ్రైనును ఏర్పాటుచేయనున్నారు. గత కొన్నేళ్లుగా ఈ ప్రాంతంలో చేల వరద నీరు రహదారి పైనుండి ప్రవహిసుతండటంతో మాదారం, కారేపల్లి రహదారి మార్గంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు వరద నీరు ప్రబావంచే రహదారి కుంగిపోయి ఇబ్బందికరంగా మారింది. సమస్య తీవ్రం కావడంతోపంచాయతీ చొరవతో ఎంపిపి నిధులతో డ్రెయిన్‌ఏర్పాటుచేస్తున్నారు. వారు మాట్లాడుతూ నూతనంగా పంచాయతీ ఏర్పాటుకావడంతో అదనపు నిధుల కోసం తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగలక్ష్మీ, అజ్మీర బిచ్చానాయక్, మాజీ ఎంపిటిసి కమల, దళసింగ్, రాము, పాల్గొన్నారు.

## పశుసంపద అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట: పువ్వాడ



*వైరా, జనవరి07,(ప్రభాతవార్త):*

రాష్ట్రం పశు సంపద అభివృద్ధికి, పాడి పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు కెసిఆర్ పెద్ద పీట వేశారని రాష్ట్ర రవాణా శాఖామంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. వైరాలో శనివారం జాతీయ కృత్రిమ గర్భాధారణ ఆధునిక సాంకేతిక నిపుణుల సదస్సులో పార్లమెంటు సభ్యులు నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్యే రాములు నాయక్‌తోకలిసి పాల్గొన్నారు. పలురకాల పశువులను మంత్రి అజయ్‌కుమార్ పరిశీలిం చారు. అనంతరం మాట్లాడుతూ గర్భాధారణ





ద్వారా మేలైన పశువులను ఉత్పత్తి చేయాలని, రాష్ట్రం ఏర్పడిన తర్వాత యాదవ, కురుములకు సబ్సిడీలపై గొర్రెలను పంపిణీ చేసి మాంసం ఉత్పత్తిలోనే దేశంలోనే మొదటి స్థానం తెచ్చుకున్న రాష్ట్రం అని అన్నారు. కెసిఆర్ వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు రైతుబంధు, రైతుభీమా పథకాలు ప్రవేశపెట్టి రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేయడంతో పాటు మత్స్యకారుల అభివృద్ధి కోసం ఉచితంగా చేప పిల్లలు పంపిణీ చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. ప్రభుత్వ పాల డైరీ అయిన విజయ డైరీని అభివృద్ధి చేసి పాల శాతాన్ని పెంచి రేట్లు పెంచిన ఘనత ఒక్క కెసిఆర్ ప్రభుత్వానిదే అన్నారు. గోపాలమిత్ర లను గుర్తించి వారికి అండగా నిలిచిన కెసిఆర్ గోపాలమిత్రలు గ్రామీణ ప్రాంతాల్లోనే రైతులకు అందుబాటులో ఉండి పశువులకు వైద్యం అందించడం అభినందనీయమన్నారు. పశు వైద్యం అందించేందుకు ప్రత్యేకంగా ప్రభుత్వం అంబులెన్స్ సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేసిందని , తెలంగాణ ప్రభుత్వం ఏర్పడక ముందు 40 మంది ఉన్న గోపాలమిత్రలను 250 మంది గోపాలమిత్రలను ఉమ్మడి ఖమ్మం జిల్లాలో చేసిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానిదే అన్నారు. వారికి రూ.11500లు వేతనాన్ని కూడా వచ్చే విధంగా కెసిఆర్ చేశారని తెలిపారు. ఎంపి నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ పశుగణాభివృద్ధి సంస్థ మరిన్ని సేవలు అందించి ఆరోగ్యవంతమైన పశువులు ఉత్పత్తి చేయాలన్నారు. ఎమ్మెల్యే రాములు నాయక్ మాట్లాడుతూ గోపాలమిత్రల అవగాహన సదస్సు నిర్వహించడం వలన నైపుణ్యత పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ రాష్ట్ర వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, సూతకాని జైపాల్, రైతు సమన్వయ సమితి కన్వీనర్ నల్లమల వెంకటేశ్వ రరావు, చంద్రావతి, కోసూరి శ్రీనివాసరావు, బిడికె. రత్నం, కనక దుర్గ, ఎంపిపి వేల్పుల పావని, దిశా కమిటీ సభ్య లు కట్టా కృష్ణార్జున్‌రావు, వనమా విశ్వేశ్వ రరావు, గోపాలమిత్రలు, పశుగణాభివృద్ధి సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.




## గంగమ్మ గుడి నిర్మాణానికి బిఆర్ఎస్ నేత వితరణ



*కారేపల్లి, (ప్రభాతవార్త), జనవరి 7*

కారేపల్లిలో గల గంగమ్మ తల్లి గుడి నిర్మాణానికి మండల బిఆర్ఎస్ మాజీ ప్రదాన కార్యదర్శి అజ్మీర వీరన్న రూ. 7116లను శనివారం పార్టీ కార్యాలయంలో గుడి నిర్వాహణ కమిటి సభ్యులు ఇమ్మడి తిరుపతిరావుకు అందజేసారు. కారేపల్లి పంచాయతీ నర్సరీ సమీపంలో గంగమ్మ తలి దేవాలయ నిర్మాణపు పనులు చివరి దశకు వచ్చాయి. మరో రెండు నెలల్లో నిర్మాణం పూర్తి కావస్తున్నందున దాతల సహకారంతో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తిరుపతిరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, మండల బిసి సంఘం అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు, సర ్పంచ్ బానోతు కుమార్, వాంకుడోతు నరేష్, మహేష్, సంత చైర్మన్ మల్లెల నాగేశ్వరరావు ఆఫీసు ఇంచార్జి తొగర శ్రీను పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రానికి కుర్చీలు వితరణ



*కారేపల్లి, (ప్రభాతవార్త), జనవరి 7*

సింగరేణి మండలం అప్పాయిగూడెం పంచాయతీ బీక్యాతండా అంగన్వాడీ కేంద్రంలో సాప్ట్‌వేర్ ఉద్యోగి సునావత్ శివకుమార కుర్చీలను వితరణగా అందజేసారు అంగన్వాడీ కేంద్రంలో పిల్లలు కూర్చునే ందుకు, గర్భిణీ స్త్రీలకు వీలుగా ఉండేందుకు శనివారం కుర్చీలను అందజేసారు. ఈ కార్యక్రమంలో అపా ్పయిగూడెం సర్పంచ్ అజ్మీర అరుణ, అంగన్వాడీ సూపర్వైజర్ రమాదేవి, టీచర్ రాజమణి పాల్గొన్నారు.

## ఎంపిడివో కార్యాలయానికి ఐరన్ గేటు వితరణ

*కారేపల్లి, (ప్రభాతవార్త), జనవరి 7*





కారేపల్లిలోగల ఎంపిడివో కార్యాలయానికి ఇనుప గేటును పర్సా ట్రస్టు చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు పర్సా పట్టాభిరామారావు వితరణగా అందజేసారు. ఎంపిడివో కార్యాలయానికి ఇటీవలే మరమ్మత్తులు పూర్తికావడంతో కార్యాలయం పరిసరాల్లో మొక్కలు నాటారు. గేటు లేకపోవడంతో మొక్కల సంరక్షణ ఇబ్బందికరంగా మారడంతో పర్సా అనంతరామయ్య ట్రస్టు చైర్మన్ పట్టాభిరామారావు రూ. 15వేల ఆర్థిక సహాయంతో గేటు ఏర్పాటుచేసారు. శిథిలావస్థకు చేరుకున్న ఎంపిడివో కార్యాలయంకు ఇటీవల ఎంపిడివో చంద్రశేఖర్, ఎంపిపి మాలోతు శకుంతల కిషోర్ ఆధ్వర్యంలో సుమారు రూ. 10లక్షలకు పైగా వ్యయంతో ఫర్నీచర్, టైల్స్, ఫ్యాను,టాయిలెట్ నిర్మాణపనులు పూర్తిచేసారు. గేటు వితరణ చేసినందుకు పట్టాభిరామారావుకు ఎంపిడివో, ఎంపిపి ధన్యవాదాలు తెలిపారు.

# ' వార్త ' క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే సండ్ర, ఏసీపీ

**సత్తుపల్లి, జనవరి 07, ప్రభాతవార్త:**
తెలుగు జాతీయ దిన పత్రిక ' వార్త ' 2023 నూతన క్యాలెండర్‌ను సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మరియు కల్లూరు ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ ఎన్. వెంకటేష్‌లు శనివారం ఆవిష్కరించారు. వార్త దిన పత్రిక సుదీర్ఘ కాలం నుంచి ప్రజలకు మరియు ప్రభుత్వానికి వారధిలా పనిచేస్తూ సంపూర్ణ వార్త కథనాలతో ప్రజా సమస్యలను వెలులోకి తీసుకొస్తున్న ఏకైక దిన పత్రిరవార్త అని వారు అన్నారు. వార్తలు సేకరించి ప్రశ్నించడంలో మంచి నైపుణ్యంతో పనిచేస్తూ వార్తను సంపూర్ణంగా ప్రచురిస్తూ పాఠకులకు అందిస్తున్నటువంటి వార్తా దినపత్రిక కుపూర్వ వైభవం రావాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఏసీపీ ఎన్.వెంకటేష్‌లు ఆకాక్షించారు.



వార్త యాజమాన్యానికి మరియ పాత్రికేయులకు నూతన సంవత్సర మరియు సంక్రాంతి విలేకరులకు ఈ సందర్భంగా వారు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఆయా కార్యక్రమాలలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సి పల్ ఛైర్మన్ కూసంపూడి మహేష్, బీఆర్ఎస్ పట్టణ మరియు అ ధ్యక్ష కార్యదర్శులు ఎస్‌కె. రఫి, మల్లూరు అంకం రాజు, జీసీసీబీ



డైరెక్టర్, సొసైటీ ఛైర్మన్ చల్లగుండ్ల కృష్ణయ్య, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు వల్లభనేని పవణ్, కౌన్సిలర్‌లు మట్టా ప్రసాద్, అనీల్, రఘు, చాంద్‌పాషా, సత్తుపల్లి వార్త ఆర్‌సీ ఇంచార్జి చక్రపు త్రిమూర్తులు, తాజా, మాజీ సత్తుపల్లి ప్రెస్‌క్లబ్ అద్యక్షులు షేక్ సైబుద్దీన్, సీహెచ్. బాలకృష్ణ, అద్వకేట్ రాజ్ కుమార్, టీచర్ చారి, పాత్రికేయులు ఐ. శ్రీను, శ్రీకాంత్, పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వంతోనే మెరుగైన విద్యావిధానం, విద్యావ్యవస్థ:ఎమ్మెల్యే సండ్ర

**- రూ. 85 లక్షల వ్యయంతో హైసూల్లో సదుపాయాల కల్పన...**
**- ప్రభుత్వ హైస్కూల్లో ఇంగ్లీష్ కాంపీటేషన్ విజేతలకు బహుమతి ప్రధానం...**
**- కృతజ్ఞతగా ఎమ్మెల్యే సండ్రను సత్కరించిన ఉపాధ్యాయులు, విద్యార్థులు..**

**కల్లూరు, జనవరి 7, ప్రభాతవార్త**
కల్లూరు ప్రభుతన్వ హైస్కూల్లో ఇంగ్లీష్‌లో విద్యార్థుల ప్రావీణ్యం పెంపొందించడం కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ముఖ్య అతిధిగా పాల్గొని మండల స్థాయి కాంపీటీషన్ పరీక్షల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు తెలంగాణ ప్రభుత్వంలో నేడు ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ విద్యా సంస్థలకు ధీటుగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, ముఖ్యంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో ప్రవేశపెట్టిన ఇంగ్లీష్ మీడియం సమాజంలో ఉన్నత స్థితికి ఎదగటానికి, సమాజంలో అన్ని రంగాల్లో విద్యార్థులను రాణించడానికి ఎంతగానో ఉపయోగపడుతుం దన్నారు. నేటి సమాజంలో మాతృభాష అయిన తెలుగుతోపాటు ప్రపంచ విజ్ఞానాన్ని పెంపొందించుకోవడం కోసం ఇంగ్లీష్ భాషను కూడా తప్పనిసరిగా నేర్చుకొని మెరుగైన విజ్ఞానాన్ని సంపాదించుకోవాలని విద్యార్థులకు సూచించారు. పోటీ ప్రపంచంలో విద్యార్థులు సాంకేతికత అందిపుచ్చుకోవడం కోసం ఇంగ్లీష్ తప్పనిసరి అన్నారు. విద్యార్థులకు ప్రోత్సాహకంగా ఉపాధ్యాయులు తీసుకున్న ఈ



ప్రత్యేక కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సండ్ర అభినందించారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా కల్లూరు ప్రభుత్వ హైస్కూల్లో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రత్యేక చొరవతో మన ఊరు మన బడి ద్వారా రూ. 70 లక్షలు, ఈజీఎస్ గ్రాంట్ (గ్రామపంచాయితీ సహకారంతో) రూ. 13 లక్షలు వెచ్చించి హైస్కూల్లో సిసి రోడ్డు నిర్మాణం, డైనింగ్ హాల్, నూతన తరగతి గదులు, వంట షెడ్డు తదితర సదుపాయాలను కల్పించినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు తమ దృష్టికి తీసుకువచ్చిన మరి కొన్ని సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే సండ్ర హైసూల్లో మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనులు, నిర్మాణంలో ఉన్న తరగతి గదులను పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. ఈ



కార్యక్రమంలో ప్రభుత్వ హైస్కూల్ హెచ్ఎండి గడిపర్తి మాధవరావు, ఉమ్మడి జిల్లా కన్వీనర్ డి. శిరీష, ఉపాధ్యాయులు నల్లగట్ల మధు, టీ. వీరాస్వామి, పిఇటి పసుపులేటి వీరరాఘవయ్య, సిబ్బంది, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, రైతు సమన్వయ సమితి ప్రతినిధులు డాక్టర్ లక్కినేని రఘు, పసుమర్తి చందర్‌రావు, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్, సర్పంచ్ రావి సూర్యనారాయణ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఉబ్బన వెంకటరత్నం, నీలాద్రి డైరెక్టర్ బానోత్ బాలు, మాజీ ఎంపిటిసి ఖమ్మంపాటి పుల్లారావు, న్యాయవాది పప్పుల రత్నాకర్, నాయకులు అజ్మీరా జమలయ్య, ఏనుగుల అంజి, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, చాట్ల సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# వార్త నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**కల్లూరు, జనవరి 7, ప్రభాతవార్త**
కల్లూరు ఆర్డీఓ కార్యాలయం నందు ఆర్డిఓ సీహెచ్. సూర్యనారాయణ చేతుల మీదుగా శనివారం వార్త నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు వార్త రిపోర్టర్ కాకిత రామారావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అలాగే కల్లూరు





పోలీస్‌స్టేషన్ నందు కల్లూరు ఎస్సై బి. కొండలరావు వార్త 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

## ఎలక్ట్రిసిటీ డైరీని ఆవిష్కరించిన ఎమ్మెల్యే సండ్ర

**సత్తుపల్లి, జనవరి 07, ప్రభాతవార్త:**
ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 1104 ఎలక్ట్రిసిటీ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎంవి. రమణారెడ్డి ఆధ్వర్యంలో నూతన సంవత్సర డైరీ మరియు క్యాలెండర్‌ను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యమ్రంలో జిల్లా గ్రంథాలయ సంస్థచైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫి, మల్లూరు అంకం రాజు, మండల యూత్ అధ్యక్షులు వల్లభనేని పవణ్, ఆ సంఘం డివిజన్ అధ్యక్షులు ఎస్‌వి. రమణ, వర్కింగ్ ప్రెసిడెంట్ స్రవంతి,



కోశాధికారి రాము, యూనియన్ నాయకులు పవణ్, రామారావు, సోమయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## యువ భారత్ శక్తి ఫౌండేషన్ ఆర్ధిక సాయం



**సత్తుపల్లి, జనవరి 07, ప్రభాతవార్త:**
యవ భారత్ శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఓ వ్యక్తి మెరుగైన వైద్యం కోసం శనివారం రూ. 55 వేలు ఆర్ధిక సహాయం అందజేయడం అందజేయడం జరిగింది. వేంసూరు మండలం, కందుకూరు గ్రామానికి చెందిన నడ్డి సోమయ్య, వినన్నపేటలోని వికాస్ కళాశాలలో అధ్యాపకులుగా పనిచేస్తున్నారు. కొదకిక్ద రోజు క్రితం కళాశాలలో విధులు ముగించుకొని సోమయ్య ఇంటికి వస్తున్న క్రమంలో ప్రమాద వశాత్తు రోడ్డు ప్రమాదానికి గురై తలకు బలమైన గాయాలు తగిలాయి. హైదరాబాదులో చికిత్స పొందుతున్న సోమయ్య ఆర్థిక సాయం కోసం ఎదురు చూస్తున్న విషయం తెలుసుకున్న యవ భారత్ శక్తి ఫౌండేషన్ హైదరాబాదు వెళ్లి సోయయ్య కుటుంబానికిరూ.55 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా సోమయ్య కుటుంబ సభ్యులు యవ భారత్ శక్తి ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## చిన్న యవస్సులోనే వైద్య సేవలందిస్తున్న డా. పెద్ది రాజు



**సత్తుపల్లి, జనవరి 07, ప్రభాతవార్త:**
మారు మూల గ్రామంలోని సామన్య కుటుంబంలో జన్మించి వైద్య వృత్తిని ఎంచుకొని ప్రజలకు అతి చిన్న వయస్సులోనే సేవలందిస్తూ డా. నూతుల కంటి పెద్దిరాజు (పీడీఎస్) జిల్లా డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం అన్నారు. సత్తుపల్లి జూపల్లి కంటి ఆస్పత్రి రోడ్డులో ఏర్పాటు చేసిన లక్ష్మీ మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాల ఎనిమిది సంవత్సరాలు పూర్తి చేసకొని 9వ సంవత్సరంలో అడుగిడితున్న సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యతోపాటు కె. నాగభూషణం హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వైద్య వృత్తిని అభ్యశించినటువంటి డా. పెద్ది రాజు సత్తుపల్లి ప్రాంత వాసి కావడం వల్ల చుట్టు ప్రక్కల ప్రాంతాలకు చెందినటువంటి పలు దంత సమస్యలతో బాధ పడుతున్న ప్రజలకు అతి తక్కువ ఫీజులతో వైద్యం అందిస్తూ మంచి పేరు పొందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ ఛైర్మన్ కూసంపూడి మహేష్, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు,డీసీసీబీ డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య పాల్గొన్నారు.

## ఫ్రీ స్కూల్ పిల్లలకు ఆట వస్తువులు బహుకరణ



**పెనుబల్లి, జనవరి 7, ప్రభాతవార్త**
మండల పరిధిలోని లంకపల్లి సెక్టార్‌లోగల వియం. బంజర్ - 7వ అంగన్‌వాడీ కేంద్రంలో ఉన్న ఫ్రీ స్కూల్ పిల్లలకు చార్ల సారయ్య శనివారం ఆట వస్తువులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎస్. లక్ష్మీకాంతమ్మ, అంగన్‌వాడీ టీచర్ యం. వరలక్ష్మి, ఆయా ఊర్మిళ, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంగ్లభాషలో పట్టు సాధించి కమ్యూనికేషన్ స్కిల్ పెంచుకోవాలి

**నేలకొండపల్లి, జనవరి 7 (ప్రభాతవార్త):** ఆంగ్లభాషలో విద్యార్థులు గట్టి పట్టు సాధించి కమ్యూనికేషన్ స్కిల్ పెంపొందించుకోవాలని మండల విద్యాశాఖ అధికారి బి.రాములు వెల్లడించారు. శనివారం నేలకొండపల్లి నందు ఆంగ్లభాష ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు మండల స్థాయి వకాబ్యులరీ, కథల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలయిన విద్యార్థులకు స్థానిక ఎంఇవో బి. రాములు బహుమతులు అందచేసారు. వకాబ్యు



లరీ పోటీలలో రాజేశ్వరపురం జెడ్పీ పాఠశాల విద్యార్థి ఇరిశెట్టి సాయిహర్షిత్‌కుమార్‌కు ప్రథమ బహుమతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కే.కావ్యకు రెండవ బహుమతిని ఆయన అందచేసారు. అలాగే, కథల పోటీలలో జిల్లా పరిషత్ బాలికల పాఠశాల విద్యార్థిని జి.రిషితకు ప్రథమ బహుమతి, ఆరెగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి జి.రాకేష్‌కు రెండవ బహుమతిని అందచేసారు. ఈ కార్యక్రమంలో మండల ఆంగ్లభాష ఉపాధ్యాయుల సంఘం కన్వీనర్ పసుపులేటి ముత్యాలు, కో-కన్వీనర్ బి.శంకర్‌రెడ్డి, సంఘం జిల్లా జాయింట్ సెక్రటరీ తాళ్ళూరి రామారావు, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎన్.జయరాజు, వివిధ ప్రభుత్వ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నూతక్కి స్పూర్తితో ప్రజా సమస్యలపై ఉద్యమించాలి

**నేలకొండపల్లి, జనవరి 7 (ప్రభాతవార్త):** ప్రజల మనిషి, సిపిఎం సీనియర్ నాయకుడు అమరజీవి నూతక్కి గంగాధరరావు స్పూర్తితో ప్రజా సమస్యల పై సిపిఎం శ్రేణులు ఉద్యమించాలని సిపిఎం జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. శనివారం రాత్రి నేలకొండపల్లి నందు సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అమరజీవి నూతక్కి గంగాధరరావు 30వ వర్థంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు డప్పు వాయిద్యాలతో, మహిళా కోలాట బృందాలతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. స్థానిక



సుందరయ్యచౌక్ నుంచి అమరజీవులు నూతక్కి గంగాధరరావు, కొలికపొంగు మైసయ్య అమర్‌హై అంటూ పెట్రోల్‌బంక్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం నూతక్కి గంగాధరరావు స్థూపం వద్ద చిత్రపటంకు సిపిఎం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సంతాపసభలో సిపిఎం జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ అమరజీవుల పోరాట స్పూర్తితో సిపిఎం శ్రేణులు ప్రజా పోరాటాలు చేయాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమం లో నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, పట్టణ సిపిఎం కార్యదర్శి మందడపు మురళీకృష్ణ, నాయకులు ఏటుకూరి రామారావు, భూక్య కృష్ణ, పగిడికత్తుల నాగేశ్వరరావు, అమిరబోయిన భిక్షమయ్య, పీర్లెస్ చారీ, రావెళ్ళ అజయ్‌కుమార్, తెల్లమేకల శేషుబాబు, కూచిపూడి శ్రీదేవి, మున్నంగి లక్ష్మీ, నూతక్కి గంగాధరరావు కుమారుడు నూతక్కి భార్గవ తదితరులు పాల్గొన్నారు.

# సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

**తిరుమలాయపాలెం, (ప్రభాతవార్త):** ఎంపీడీవో కార్యాలయంలో శనివారం జరిగిన సర్వసభ్య సమావేశం సాదాసీదాగా గడిచింది. మండలంలో చేసిన అభివృద్ధి పనులను చర్చించేందుకు పలు శాఖలకు చెందిన అధికారులు సర్వసభ్య సమావేశానికి హాజరు కాకపోవడం గమనార్హం. అధికారులు, ప్రజా ప్రతినిధులకు సరైన సమాచారం ఇవ్వకపోగా 40 గ్రామ పంచాయితీలు ఉండగా ఎక్కువ సర్పంచులు, ఎంపీటీసీలు హాజరు కాలేదు. హాజరైన కొంత మంది పలు శాఖల అధికారులను సమస్యలపై నిలదీశారు. నీటి పారుదల శాఖ అధికారులు భక్త రామాదాసు లిఫ్ట్ ద్వారా ఇస్తున్న సాగునీరు కొన్ని చెరువులకు అందట్లేదని,. ప్రతి చెరువుకు నీళ్ళు ఇవ్వాలని అధికారులను నిలదీశారు. అంగన్వాడీ కేంద్రాలోలన అంగన్వాడీ



టీచర్లు పిల్లల్ని అంగన్వాడీ కేంద్రాల్లో వదిలి వెలుతున్నారని, అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. రైతులు పండి4చిన వరి ధాన్యాన్ని కల్లాల వద్దే కొనుగోలు చేయాలని వ్యవసాయ అధికారులను నిలదీశారు. ఈజీఎస్ పనిలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్‌లో క్షేత్రస్థాయిలో పనిచేయట్లేదని ఆరోపించారు. పలు శాఖల అధికారులను సమస్యలపై అగిగేందుకు ప్రజా ప్రతినిధులు కోరగా అధికారులు రాకపోవడంతో ఎంపీపీ మంగీలాల్ నాయక్ హాజరు కావాలని వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. పాలేరు నియోజకవర్గానికి మంజూరైన నర్సింగ్ కళ్ళాశాలను తిరుమలాయపాలెం మండలంలో ఏర్పాటు చేయాలని సీపీఎం మడల కార్యదర్శి కొమ్ము శ్రీను సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ మంగీలాల్ నాయక్‌కు వినతిపత్రం ఇచ్చి సర్వసభ్య సమావేశంలో తీర్మానం చేయాలని కోరారు. దీనికి ప్రజాప్రతినిధులు అంతా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయరాం, తహశీల్దార్ డి పుల్లయ్య, సర్పంచులు కొండబాల వెంకటేశ్వర్లు, అలస్యం నాగేశ్వరరావు, బానాల మధుసూదన్‌రెడ్డి, గడ్డి కొప్పుల రాజు, బానోత్ బిక్కం, నల్లబెల్లి లింగయ్య, ఎంపీటీసీలు పులుగుజ్జు వెంకటేశ్వర్లు, గుగ్గిళ్ళ అంబేద్కర్, పాపనాయక్ నంద తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థిని కేబుల్ వైర్‌తో కొట్టిన ఉపాధ్యాయుడు

**తిరుమలాయపాలెం, (ప్రభాతవార్త):** గిరిజన విద్యార్థిని కేబుల్ వైర్‌తో ఉపాధ్యాయుడు చితకబాదిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండల పరిధిలోని మహ్మదాపురం గిరిజన గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న బానోత్ కార్తీక్ అదే పాఠశాలలో చదువుతున్న మరో విద్యార్థితో ఘర్షణ పడగా విషయాన్ని ఉపాధ్యాయుడు దృష్టికి తీసుకెళ్ళగా ఇద్దరు విద్యార్థులకు సర్దిచెప్పాల్సిన ఉపాధ్యాయుడు కార్తీక్‌ను విచక్షణారహితంగా కొట్టడంతో తీవ్ర గాయాలైన విద్యార్థి ఏడుస్తూ తన తల్లిదండ్రులకు తెలియజేయడంతో తల్లిదండ్రులు విద్యార్థులతో కలిసి స్థానిక పోలీస్ స్టేషన్‌లో సదరు ఉపాధ్యాయుడుపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా కార్తీక్ తల్లిదండ్రులు పత్రిక విలేకరులతో మాట్లాడుతూ.... మా పిల్లవాడిని చిత్రహింసలకు గురిచేసి చితకబాదిన ఉపాధ్యాయుడుపై చర్యలు తీసుకోవాలని కోరారు. లేని యెడల జిల్లా కలెక్టర్‌ని కలుస్తామని వారు తెలిపారు. అదే హాస్టల్‌లో గతంలో విద్యార్థులకు పురుగులతో కూడుకున్న భోజనాన్ని పెడుతున్నారన్న వార్తలకు ఉపాధ్యాయులు సస్పెండ్ కాగా మరో సంఘటన చోటు చేసుకుంది. ఉపాధ్యాయుల పనితీరు వల్ల ప్రభుత్వ హాస్టల్‌కు విద్యార్థులను స్కూళ్ళకు



పంపాలంటే తల్లిదండ్రులు భయపడుతున్నారు. ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం రూ. కోట్లు ఖర్చు చేసి వారికి మెరుగైన సౌకర్యాలు అందించేందుకు చూస్తుంటే అందులో పనిచేసే ఉపాధ్యాయులు గిరిజన పేద విద్యార్థులను చిత్రహింసలకు గురి చేస్తున్నారు. విద్యార్థిని చితకబాదిన ఉపాధ్యాయుడుపై చర్యలు తీసుకోవాలని వివిధ ప్రజా సంఘాలు విద్యార్థి సంఘాలు ప్రజా ప్రతినిదులు కోరుతున్నారు.

### ఎంబీబీఎస్ విద్యార్థికి కందాళ ఆర్థిక సాయం

**తిరుమలాయపాలెం, (ప్రభాతవార్త):** విద్యార్థులు నిర్దిష్టమైన లక్ష్యంతో చదివి ఉన్నత స్థానాలను అధిరోహించినప్పుడే తల్లిదండ్రులకి సమాజానికి మంచి పేరు వస్తోందని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి శనివారం పేర్కొన్నారు. ఏలువారిగూడెం గ్రామానికి చెందిన గుగులోత్ లచ్చిరామ్ కుమార్తె భవ్య పాట్నా లోని ఎయిమ్స్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు పొందగా నిరుపేద కుటుంబం కావడంతో ఆర్థిక పరిస్థితిని గమనించిన ఎమ్మెల్యే కందాళ రూ. 50వేలను ఆమెకు ఆర్థిక సాయంగా అందించారు.






### నాగేశ్వరరావును పరామర్శించిన డిసిసిబి చైర్మన్

**నేలకొండపల్లి, జనవరి 7 (ప్రభాతవార్త):**



ఇటీవల మాతృ వియోగంకు గురైన చెన్నారు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఏసిఎస్) చైర్మన్ వందనపు నాగేశ్వరరావును శనివారం డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం పరామర్శించారు. వందనపు నాగేశ్వరరావు మాతృమూర్తి వందనపు బతుకమ్మ చిత్రపటం వద్ద ఆయన పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. మృతురాలు కుటుంబ సభ్యులకు ఆయన తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసివో విజయలక్ష్మీ, పైనంపల్లి పిఏసిఎస్ చైర్మన్, డిసిఎంఎస్ డైరక్టర్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, నేలకొండపలి, నాచేపల్లి, రాజారామ్‌పేట, బోదులబండ, రాజేశ్వరపురం, రామచంద్రాపురం, మంగ్రాజుపల్లి పిఏసిఎస్‌ల చైర్మన్లు కోటి సైదారెడ్డి, తన్నీరు సత్యనారాయణ, పగిడిపత్తి శ్రీను, అనంతు కాశయ్య, తన్నీరు కృష్ణమూర్తి, గూడవల్లి రామబ్రహ్మం , తోట వెంకటరావు, చెన్నారం పిఏసిఎస్ డైరక్టర్లు, సొసైటీ సిబ్బంది పాల్గొని నివాళులు అర్పించారు.

## బాధిత కుటుంబానికి రూ.25వేలు షర్మిల ఆర్థిక సహాయం

**నేలకొండపల్లి, జనవరి 7 (ప్రభాతవార్త):** ఇటీవల మంగాపురంతండాకు చెందిన ఇస్లావత్ మంగమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మృతి సమాచారం తెలుసుకున్న వైస్ షర్మిల వ్యక్తిగత సహాయకుడు నంద్యాల



రవీందర్‌రెడ్డి శనివారం మృతురాలు మంగమ్మ కుటుంబ సభ్యులకు రూ.25వేలు నగదును ఆర్థిక సహాయంగా అందచేసారు. రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ పేదోడికి కష్టం వస్తే వైఎస్సార్‌టిపి అండగా ఉంటుదని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌టిపి పాలేరు నియోజకవర్గం అధికార ప్రతినిధి పసుపులేటి సైదులు, నేలకొండపల్లి మండల కమిటీ అధ్యక్షుడు రూప్లానాయక్, మహిళా అధ్యక్షురాలు గుడవర్తి స్వరూపరాణి, మండల వైస్సార్‌టిపి నాయకులు బోయిన ఉపేందర్, గుగులోత్ నాగేశ్వరరావు, లావూరి కోటేశ్వరరావు, మేదరమెట్ల కాశీబ్రహ్మం, రేలా నర్సింహారెడ్డి, భూక్య కోటియా పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి రూ. 25వేలు ఆర్థిక సాయం



**తిరుమలాయపాలెం,జనవరి 7, (ప్రభాతవార్త):** కాకరవాయి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీకాంతయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆయన కుటుంబానికి శనివారం వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ వ్యవస్థాపకురాలు వైఎస్ షర్మిల వ్యక్తిగత సహాయకులు నంద్యాల రవీందర్‌రెడ్డి లక్ష్మీకాంతమ్మ దశదినకర్మలకు హాజరైఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ. 25వేలు ఆర్థిక సాయం అందించి వారి కుటుంబానికి వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ మండల అధ్యక్షులు వాలూరి సత్యనారాయణ, అన్న బత్తుల కృష్ణ, కొత్త బాలాజీ, దూదిమెట్ల వెంకట్, రావుల జగన్నాథరెడ్డి, బండారు సురేష్‌రెడ్డి, మద్ది రవీందర్‌రెడ్డి, కొంగర వీరాంజనేయులు అన్నగంటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయి

**-అత్యంత వైభవంగా క్రీడాపోటీలు**

**-మణుగూరులో రేగా విష్ణు ట్రస్ట్ కేసీఆర్ కప్ క్రీడోత్సవాలు**

**ప్రారంభించిన ప్రభుత్వ విప్ రేగా**

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 7:









మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, మణుగూరు జడ్పీ కో-ఎడ్యూకేషన్ హైస్కూల్ ఆవరణలో రేగా విష్ణు మెమోరియల్ ట్రస్ట్ సౌజన్యంతో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కేసీఆర్ కప్ క్రీడోత్సవాలు ప్రారంభించి మాట్లాడారు. కనివినిఎరుగని రీతిలో ఈ క్రీడలు నిర్వహించబోతున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి సంవత్సరం కేసీఆర్ కప్ క్రీడలు వైభవోపేతంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులకు ఉచిత భోజన సదుపాయం కల్పించడం జరిగిందన్నారు. అదే విధంగా క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు మొదటి బహుమతి రూ.50వేలు, రెండవ బహుమతి రూ.30. మూడవ బహుమతి రూ.20 వేలు, నాల్గవ బహుమతి రూ.5వేలు అందజేయనున్నామన్నారు. వారం రోజుల పాటు ఈ క్రీడా పోటీలు పెద్ద ఎత్తున్న నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు. మార్చిలో కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువత క్రీడల్లో రాణించేందుకు తాను ఎప్పుడు సహకరిస్తూనే ఉంటానని, యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. క్రీడాకారులు గెలుపు ఓటములను స్పూర్తిగా తీసుకోవాలన్నారు. తొలుత కీర్తిశేషులు రేగా విష్ణుమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా పోటీలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, బూర్గంపాడు జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, అశ్వాపురం జడ్పీటీసీ సులక్షణ, ఎంపీపీలు గుమ్మడి గాంధీ, రేగా కాళిక, ఎమ్మెల్యే రేగా కాంతారావు సతీమణి, సుధారాణి, మండల, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు ముత్యం బాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, రామిడి రాంరెడ్డి, ఆవు నర్సింహారావు, యాదగిరి గౌడ్, కవిత, పాకాల రమాదేవి, తుంగల చంద్రకళ, షబాన, రమా, యువజన నాయకులు, క్రీడా ఉపాధ్యాయులు, క్రీడాకారులు, పాల్గొన్నారు.

## వైభవోపేతంగా రాపత్తు ఉత్సవం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భారతదేశంలోనే దక్షిణ అయోధ్యగా పిలువబడే భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రీవైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్సవాలలో భాగంగా రాపత్తు ఉత్సవాలు ఆరవ రోజు గోదావరి నదీ సమీపంలో గల పునర్వసు మండపం వద్ద శనివారం స్వామివారి రాపత్తోత్సవం వైభవోపేతంగాజరిగింది. శ్రీసీతారామచంద్రస్వామి వారు ఆలయం నుండి స్వామి వారి ఉత్సవమూర్తులను మేళతాళాలతోను, కోలాట నృత్యాలతో, బాణాసంచా పేలుళ్ళతో అత్యంత ఉత్సాహభరితమైన వాతావరణంలో ఊరేగింపుగా బయలుదేరి భద్రాచలం పురవీధుల మీదుగా భక్తులకు దర్శనమిస్తూ మండపంనకు చేరుకున్నారు. వేదపండితులు ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు భక్తులు అందజేశారు. ఈ కార్యక్రమం మొదలు నుండి చివరి వరకు అత్యంత భక్తి శ్రద్ధలతో భక్తుల కోలాహాల నడుమ జరిగింది.



## మంత్రిని కలిసిన ఎమ్మెల్యే వనమా

కొత్తగూడెం, జనవరి 7 - ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావర, దేవాదాయ, న్యాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డిని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని అరణ్య భవన్‌లో కలిశారు. ఈ సందర్భంగా పాల్వంచలోని శ్రీనివాసగిరిపై ఉన్న దేవాలయానికి సంబంధించిన రోడ్ నిర్మాణానికి స్టేజ్ 1 క్లియరెన్స్ గురించి చర్చించారు. సంబంధిత ఫైల్‌ని రీజినల్ ఆఫీస్‌కి ఫార్వర్డ్ చేయించారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :



వివిధ అనారోగ్యాలతో బాధపడుతూ చికిత్సల నిమిత్తం ముందస్తుగా ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్)కి దరఖాస్తు చేసుకున్న బాధితులకు మంజూరైన 159 చెక్కులకు గాను రూ. 60.20లక్షలు విలువైన చెక్కులను ఖమ్మం వీడియోస్ కాలనీ క్యాంపు కార్యాలయంలో రవానా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, మేయర్ పునుకొల్లు నీరజలు పంపిణీ చేశారు. నేటివరకు 4055 చెక్కులకు గాను రూ. 17.10కోట్లు పంపిణీ చేయడం సంతోషకరమన్నారు.

## గిరిజన విద్యార్థినికి ఆర్థిక సాయం అందజేసిన కలెక్టర్

కొత్తగూడెం, జనవరి 7 - ప్రభాతవార్త:



వైద్య విద్యను అభ్యసించాలని ఆసక్తి ఉన్నా తమ కుటుంబ పరిస్థితి బాగోలేదని, తమను ఆదుకోవాలని చంద్రుగొండ గ్రామానికి చెందిన వాంకుడోత్ ప్రశాంతి అనే విద్యార్థిని ప్రజావాణిలో ఫిర్యాదు చేసింది. ఇందుకు స్పందించిన జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారిణి విజేతకు ఎండార్స్ చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు విద్యార్థి ప్రశాంతి ఆర్థిక పరిస్థితులను గమనించి విద్యార్థిని తండ్రి రవి ప్రైవేట్ విద్యుత్ కార్మికుడిగా పనిచేస్తూ గుండెపోటుతో మరణించాడని, తనకు ఎంసెట్ ర్యాంకు ద్వారా డీ ఫార్మసీలో సీటు వచ్చిందని, కానీ తండ్రి మరణం వల్ల సకాలంలో కౌన్సిలింగ్‌కు హాజరుకాలేపోయానని, బీఎస్సీ నర్సింగ్ చేసే అవకాశం కల్పించాలని కోరింది. ఇందుకు కలెక్టర్ స్పందించి సదరు విద్యార్థినిని అభినందించి మెటీరియల్‌ను అందించాలని ఆదేశించారు. ఈ మేరకు రూ.20 వేల నగదును అందించారు.

## నోటరీ పత్రాల మోసాన్ని నిరోధించాలి

**అదనపు కలెక్టర్ మధుసూదన్**

ఖమ్మం, జనవరి 7, ప్రభాతవార్త :

అడ్వకేట్ నోటరీలు పత్రాల వాస్తవికతను సరైన అమలును దృవీకరించి, మోసాన్ని నిరోధించాలని అదనపు కలెక్టర్ ఎన్ మధుసూదన్ శనివారం పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ చాంబర్‌లో అడ్వకేట్ నోటరీలతో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా నియమింపబడ్డారు. నోటరైజేషన్ చేస్తారని తెలిపారు. ఏ వ్యక్తి నుండి అయినా ప్రమాణం, అఫిడవిట్ తీసుకోవడానికి అడ్వకేట్ నోటరీకి అధికార ఉందని ఆయన అన్నారు. నోటరీ సంతకం చేసి సీల్, నోటరీ రిజిస్ట్రేషన్ నెంబర్ తేదీతో స్టాంప్ చేసిన తర్వాత నోటరీ చేయబడిన పత్రం పూర్తివుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు. అడ్వకేట్ నోటరీలు నిష్పక్షపాతంగా వ్యవహరించి నియమ, నిబంధనల మేరకు చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో శిక్షణా అసిస్టెంట్ కలెక్టర్ రాధిక గుప్తా, ఓవెస్టీ వెంకటేశ్వరరావు, కలెక్టరేట్ లీగల్ సెల్ సూపరిం టెండెంట్ రమణి, లక్ష్మణ్‌రావు, అడ్వకేట్ నోటరీలు తదిత రులు పాల్గొన్నారు.



## జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా విజయవంతం

**- 80కి పైగా కంపెనీలు... 7 వేలకు పైగా ఉద్యోగాల కల్పన**

కొత్తగూడెం, జనవరి 7 - ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో డాక్టర్ జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్‌మేళాకు రిబ్బన్ కట్ చేసి హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు ప్రారంభించారు. అన్ని కంపెనీల హెచ్ఆర్ ప్రతినిధులకు అభినందనలు, ఉద్యోగం కోసం వచ్చిన విద్యార్థిని, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. 8 వేలకు పైగా రిజిస్ట్రేషన్లు జరిగాయని, దానిలో దాదాపు 7 వేల మంది అభ్యర్థులు పాల్గొన్నారని అన్నారు. నిరుద్యోగ నిర్మూలనకై జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో జరుగుతున్న జాబ్‌మేళా విజయవంతం చేయడానికి, నిరుద్యోగాన్ని అరికట్టడానికి నేను వేసిన ఈ ఒక్క అడుగుకు వేలాది మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతుందని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరిన్ని ఉపాధి, సహాయ సేవా కార్యక్రమాలు చేసకోవడానికి పట్టణ ప్రజలు మరింత సహాయ సహకారాలు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, కాంపెల్లి కనకేష్, మోదుగు జోగారావులు పాల్గొన్నారు.

